


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 1 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 97 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం

పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించండి
ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు ఉన్నాయి
కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం



## దేశానికి రోల్‌మోడల్‌గా
# తెలంగాణ అంగన్‌వాడీలు

- పౌష్టికాహారం.. బోధనలో అగ్రగామిలా ఉండేలా కార్యాచరణ
- తల్లిదండ్రులకు భరోసా కల్పించేలా ఉద్యోగుల వేతనాల నుంచి వాటా
- రవాణా, దేవాదాయ, ఐటీ సహ వివిధ శాఖల్లో ట్రాన్స్‌జెండర్ల సేవలు
- దివ్యాంగులకు మరింత అండగా ప్రభుత్వం...
-సంక్షేమ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్:
తెలంగాణ అంగన్‌వాడీలు దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచేలా తీర్చిదిద్దాలని.. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీలకు వచ్చే పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు అయిదేళ్ల వరకు వారికి పూర్వ ప్రాథమిక విద్యను అందించి నేరుగా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లేలా చూడాలని సీఎం సూచించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారిత శాఖలపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. అంగన్‌వాడీలకు నూతన భవనాలు నిర్మించే విషయంలో అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలని, పిల్లల అవసరాలకు తగినట్లు కంటైనర్లతో డిజైన్ చేయించే అంశాన్ని అధ్యయనం చేయించాలని సీఎం పేర్కొన్నారు. సోలార్ ప్లేట్లు, బ్యాటరీ బ్యాకప్‌తో కంటైనర్ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తే తక్కువ వ్యయం, ఎక్కువ సౌకర్యం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఉన్న కంటైనర్ కేంద్రాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సీఎం సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని ప్రతి పిల్లవానికి పౌష్టికాహారం అందించాలని.. ఇందుకు ఎన్జీవోల సేవలు వినియోగించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బాలామృతం



## పార్టీ అధ్యక్ష పదవి ఎంపికవేళ
## బిజెపికి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా

కిషన్ రెడ్డిని కలిసి రాజీనామా లేఖ అందచేత
మీకో దండం...మీ పార్టీకో దండం అంటూ వ్యాఖ్యలు



హైదరాబాద్,జూన్ 30:
పార్టీపై గతకొంతకాలంగా బహిరంగ విమర్శలు చేస్తూ..పార్టీ విధానాలను తప్పుపడుతూ వచ్చిన ఎమ్మెల్యే రాజాసింగ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న వేళ ఆ పార్టీలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి సోమవారం హైదరాబాద్‌లో అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వద్ద విలేకర్లతో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వెళ్లితే.. తనను అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాజా సింగ్ వివరించారు. కిషన్ రెడ్డికి లిఖిత పూర్వకంగానే లేఖ రాసినట్లు తెలిపారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కిషన్ రెడ్డికి చెప్పి.. లేఖ రాశానన్నారు. ఎమ్మెల్యేగా డిస్ క్వాలీఫై చేసేలా అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ పంపమని ఆయనతో పేర్కొన్నట్లు చెప్పారు. 2014 నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానన్నారు. తాను టెర్రరిస్టుల హిట్ లిస్ట్‌లో ఉన్నానని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకూడదని పార్టీలోని కొందరు పెద్ద నాయకులు కోరుకుంటున్నారని వివరించారు. అందుకు ఇక తాను బీజేపీలో కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. తనకు మద్దతు ఇస్తే.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటూ తన అనుచరులను కొందరు బెదిరించారని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తాను ముహూర్తం సైతం చూసుకున్నానని తెలిపారు. ఈ క్రమంలో రాజీనామా చేస్తూ..మీకో దండం.. మీ పార్టీకో దండమని బీజేపీ అగ్రనాయకత్వాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరో వైపు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. ఇప్పటికే ఆయన నామినేషన్ దాఖలు చేశారు. రామచందర్ రావు పేరును మంగళవారం ప్రకటించే అవకాశముంది. అదీకాక కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం తెలంగాణలో పర్యటించారు.

## అమిత్ షా వ్యాఖ్యలు
## దురదృష్టకరం

నక్సల్స్‌లో చర్చలు జరపాలంటే ప్రోత్సహించినట్లా
అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్



## బిసిలంటేనే కాంగ్రెస్ పార్టీ

సిఎం రెడ్డి అయితే..అధ్యక్షుడు బిసి
బిజెపి బిసిలను వంచించిందన్న పొన్నం



## పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో
# భారీ పేలుడు

మంటలు చెలరేగి పదిమంది దుర్మరణం
వెంటనే సహాయక చర్యలకు దిగిన అధికారులు
వివిధ ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స



సంగారెడ్డి,జూన్26: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సీగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ పేలుడు సంభవించడంతో పరిశ్రమ తునాతునకలైపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9 గంటల సమయంలో సీగాచి



# దేశానికి రోల్‌మోడల్‌గా తెలంగాణ అంగన్‌వాడీలు

ప్లస్‌ను పెద్ద మొత్తంలో ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. కర్ణాటకలో జొన్న రొట్టెలను వినియోగిస్తున్నారని, పౌష్టికాహార నిపుణులతో చర్చించి వాటిని మహిళా సంఘాలతో పిల్లలకు అందించే అంశంపైనా దృష్టిసారించాలని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం అందజేత, అంగన్‌వాడీల పర్యవేక్షణ, నిర్వహణపై వంద రోజుల కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమం విషయంలో అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు కలిసే పని చేయాలని సీఎం అన్నారు. అనాథ పిల్లలకు పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశం కల్పిస్తున్నారని, అదే సమయంలో ఏటీసీల్లోనూ వాళ్లకు ప్రవేశాలు కల్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. మన పిల్లలను సింగపూర్‌లోని నైపుణ్య శిక్షణ కేంద్రాలకు పంపే ఒప్పందం చేసుకున్నామని, అక్కడకు పంపే వారిలో అనాథ పిల్లలకు చోటు కల్పించాలని సీఎం ఆదేశించారు. ఔటర్ రింగు రోడ్డు పరిధిలోని మురికివాడలు, వలస కార్మికులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని పిల్లల కోసం మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నిర్దేశిత సమయంలో అక్కడి పిల్లలకు ఆయా వాహనాల ద్వారా పౌష్టికాహారం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. విశ్రాంత ఉద్యోగులు, ఐటీ ఉద్యోగులు ఆయా పిల్లలకు బోధన చేసేందుకు ఆసక్తి చూపితే అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. తెలంగాణ ఫుడ్స్, విజయా డెయిరీ ఉత్పత్తులను అంగన్‌వాడీలకు అందేలా చూడాలని సీఎం అన్నారు..

లి వృద్ధులకు భరోసా....

ఉద్యోగాలు చేస్తున్న పలువురు తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని, అటువంటి వృద్ధులకు ప్రభుత్వం అండగా నిలవాల్సి ఉందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల వేతనాల నుంచి నేరుగా వారి తల్లిదండ్రులకు ఖాతాలకు 10-15 శాతం జమ అయ్యే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. అస్సాంలో ఇప్పటికే అటువంటి పథకం అమలవుతోందని.. ఇతర రాష్ట్రాల్లో ఇంకా అటువంటివి ఏవైనా ఉంటే పరిశీలించి ఒక నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ట్రాన్స్‌జెండర్లకు ప్రస్తుతం ట్రాఫిక్ విభాగంలో అవకాశం కల్పించామని....వారి సేవలను రవాణా, దేవాదాయ శాఖ, వైద్యారోగ్య శాఖలతో పాటు ఐటీ, ఇతర కంపెనీల సేవల్లో వినియోగించుకునేలా చూడాలని సీఎం ఆదేశించారు..

లి తెలంగాణ రైజింగ్‌లో..

తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంట్‌లో చిన్నారులు, మహిళలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై విధానాలు రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దివ్యాంగుల మధ్య వివాహాలు, వివిధ పథకాల్లో దివ్యాంగులకు ప్రోత్సాహకాలు కల్పించే విషయంపై అధ్యయం చేసి వచ్చే క్యాబినెట్ సమావేశం నాటికి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు.. సమీక్షలో రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన, మైనారిటీ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖలు, ట్రాన్స్‌జెండర్ల సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ కార్యదర్శి చిత్రా రామచంద్రన్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సృజన, తెలంగాణ ఫుడ్స్ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీ కులాల అభివృద్ధి, ట్రాన్స్‌జెండర్ల సాధికారిత శాఖ డైరెక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అధ్యక్ష పదవి ఎంపికవేళ బిజెపికి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును ఎంపిక చేసినట్లు రాష్ట్ర నేతలకు ఈ సందర్భంగా అమిత్ షా సూచించినట్లు తెలుస్తోంది. ఆయన పేరును అధికారికంగా పార్టీ ఎన్నికల కమిటీ మంగళవారం ప్రకటించనుంది. ఇక మరో నామినేషన్ దాఖలైతే ఎన్నికలు అనివార్యమయ్యే పరిస్థితి ఏర్పడేది. కానీ నామినేషన్ దాఖలు చేసేందుకు తన అనుచర గణంలో పార్టీ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను లోపలికి అనుమతి ఇవ్వలేదు. దీంతో బీజేపీకి రాజాసింగ్ గుడ్ బై చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి తనను నామినేషన్ వెయ్యనివ్వలేదని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి వస్తే.. తన మద్దతుదారులను కొందరు బెదిరించారని, జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇవ్వకుండా బెదిరించారనర్నారు. పార్టీలో ఉంటారా? సస్పెండ్ చేయాలా? అని హెచ్చరించారని తెలిపారు. నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయనివ్వలేదన్నారు. నా నామినేషన్ పత్రంపై సంతకం చేసేందుకు పది మంది సిద్ధంగా ఉన్నారని.. కానీ, మద్దతుదారులను నామినేషన్‌పత్రంపై సంతకాలు చేయనివ్వలేదని విమర్శించారు. నా విషయంలో లక్షలాది మంది కార్యకర్తలు బాధపడుతున్నారన్నారు. రామచందర్‌రావుకు అధ్యక్ష పదవి ఇవ్వడంపై కార్యకర్తల్లో అసంతృప్తి ఉందన్నారు. 2014 నుంచి అనేక

ఇబ్బందులను ఎదుర్కొంటున్నానన్నారు. బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి ఇవ్వాలో ముందే డిసైడ్ చేశారని, అన్నారు. ఆ పార్టీకి రాజీనామా చేసిన హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటానన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకుండా ఉండేందుకు బీజేపీ నాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

ఇంకోవైపు ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశమయ్యారు.

పార్టీకి రాజీనామా చేయడంపై మరోసారి ఆలోచించాలంటూ రాజాసింగ్‌కు బండి సంజయ్ సూచించారు. అయితే పార్టీకి రాజీనామా నిర్ణయం జరిగిపోయిందంటూ స్పష్టం చేశారు. దీనిపై పునరాలోచన లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కుండ బద్దలు కొట్టారు.

# పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు





కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు

సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.



## బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం

న్యూఢిల్లీ,జూన్ 30: పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని కమిటీ అభిప్రాయపడింది.

బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను నిపుణుల కమిటీ పరిశీలించింది. అయితే, 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని అభిప్రాయపడింది. ఈ ప్రాజెక్టులో నీటి నిల్వపై కేంద్రంతో అధ్యయనం, రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలకు అన్ని అనుమతులు, పర్యావరణ ప్రభావంపై అంచనా వేసిన తర్వాతే ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతివ్వడానికి సాధ్యమవుతుందని నిపుణుల కమిటీ తేల్చి చెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది. సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటి అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది.

కాగా, ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి చాలా ఫిర్యాదులు అందాయి. ఈ ప్రాజెక్టును మొదటి నుంచి తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. వెంటనే ఈ ప్రాజెక్టును ఆపాలని కేంద్రానికి ఫిర్యాదులు చేసింది. ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఏపీ పంపిన ప్రతిపాదనలను కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ పరిశీలించింది.

బనకచర్ల ప్రాజెక్ట్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన కమిటీ.. అనుమతులు ఇవ్వడానికి తిరస్కరించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు ఇవ్వాలంటే గోదావరి ట్రిబ్యూనల్ తీర్పు పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేసింది. ప్రాజెక్ట్ పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించడం తప్పనిసరని పేర్కొంది. బనకచర్ల ప్రాజెక్ట్ గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమంటూ అనేక ఫిర్యాదులు వచ్చాయని కమిటీ వెల్లడించింది.

# అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

హైదరాబాద్,జూన్ 30(: కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్టుల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్టుల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసిది' అంట్యూ÷ర్ అయ్యారు.

శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్÷ర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సోమవారంకాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

## బీసీలంటేనే కాంగ్రెస్ పార్టీ

హైదరాబాద్,జూన్ 30: బీజేపీ పార్టీ బీసీల వ్యతిరేకని మరోసారి నిరూపించుకుందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముగ్గురు బీసీ ఎంపీలు ఉన్నా.. అలాగే అనేకమంది బీసీ సీనియర్ నేతలు ఉన్నా సరే.., అలాగే బీజేపీ అధ్యక్షుడు కావడానికి అన్ని అర్హతలు ఉన్నవారికి అధ్యక్ష పదవి ఇవ్వలేదని మండిపడ్డారు. గతంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి కనీసం సభాపక్ష నాయకుడుని కూడా బీసీలకు ఇవ్వలేదని ఆగ్రహించారు. తాజాగా మంత్రి బీసీల విషయమై స్పందిస్తూ.. బీసీల గురించి చర్చను లేవనెత్తారు. అంతే కాకుండా ఆయన బీజేపీ ఓ ఫ్యూడల్ పార్టీ అన్నారు. బీజేపీలో బీసీలకు ఎప్పుడూ న్యాయం జరగలేదు. బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వెయ్యనివ్వకుండా అడ్డుకొని నిరంకుశత్వంగా వ్యవహరించారని అన్నారు. బీజేపీలో బీసీలకు అన్యాయం జరుగుతుందని మీ పార్టీ నాయకులే వాపోతున్నారు.. దీనికి బీజేపీ అధిష్టానం ఏం సమాధానం చెప్తుందని ప్రశ్నించారు. ఇకపోతే, సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. బీసీల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ.. ముఖ్యమంత్రి రెడ్డి ఉంటే, టీపీసీసీ అధ్యక్షుడిని బీసీని చేసుకున్నా మన్నారు. మేము ఒకవైపు కులగణన చేసుకొని బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ శాసన సభలో చట్టం చేసుకొని సామాజిక న్యాయం కోసం ముందుకుపోతుంటే.. బీజేపీ మరోసారి బీసీల గొంతు కోసిందని ఎద్దేవా చేశారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ బీసీల కోసం నినాదాన్ని ఎత్తుకున్నారన్నారు. తెలంగాణలో దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు న్యాయం జరిగేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అంటూ తెలియచేశారు. గతంలో బీజేపీ అధ్యక్షుడు బీసీ నేత బండి సంజయ్ ఉంటే ఎన్నికల సమయంలో ఆయనను తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడిని చేసారని గుర్తు చేశారు.

## పాశమైలారం వద్ద ఉద్రిక్తత

సంగారెడ్డి,జూన్ 30: పాశమైలారంలోని రసాయన పరిశ్రమలో పేలుడు సంభవించి 12 మంది చనిపోయారు. ఈ నేపథ్యంలో ఆ పరిశ్రమ వద్ద ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు పలువురు కార్మికులు ఇంకా పరిశ్రమలోనే చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో పరిశ్రమలోకి చొచ్చుకెళ్లేందుకు కార్మికుల కుటుంబాలు యత్నించాయి. తమ వారి ఆచూకీ తెలపాలంటూ బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. వారిని పరిశ్రమలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఆ క్రమంలో పోలీసులు, కుటుంబ సభ్యుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఘటన స్థలి వద్ద కుటుంబాల రోదనలు మిన్నంటాయి. మరోవైపు మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. అయితే గాయపడి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగసిపడ్డాయి. దీంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఐదుగురు ఘటన స్థలంలోనే మృతి చెందగా.. మరో 8 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. భారీ పేలుడు సంభవించడంతో.. ఆ పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరంలో ఎగిరిపడ్డారు.

పేలుడు ధాటికి మూడంతస్తుల భవనం కూలిపోయింది. మరో భవనం బీటలు వారింది. ఇంకోవైపు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. . క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఉన్నతాధిరులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు.. ఈ పరిశ్రమ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఈ ఘటనపై ప్రధాని మోదీతోపాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారుఈ ఘటనలో పలువురు కార్మికులు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటనపై ప్రధాన

మంత్రి నరేంద్ర మోదీ, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. రసాయనిక పరిశ్రమలో రియాక్టర్ పేలి కార్మికులు మృతిచెందడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే పీఎంఆర్‌ఎఫ్ ఫండ్ నుంచి మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రధాని మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డిలో ఒక కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మృతుల బంధువులకు పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 ఎక్స్ గ్రేషియా అందిస్తాము' అని ప్రధాని మోదీ ప్రకటించారు.

# సత్తుపల్లి జెవిఆర్ఓసి బాయి బాట పట్టిన రజాక్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /1 జులై/ అక్షరం న్యూస్:**
కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జేవియర్ ఓపెన్ కాస్ట్ లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సోమవారం బాయి బాట కార్యక్రమం నిర్వహించారు.

జేవియర్ ఓపెన్ కాస్ట్ పిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో రజాక్ బాయి బాట నిర్వహించి జేవియర్ ఓపెన్ కాస్ట్ ఉద్యోగుల సమస్యల గురించి తెలుసుకొని , వాటి గురించి ప్రాజెక్ట్ అధికారి ప్రహల్లాది గారిని మరియు ప్రాజెక్టు మేనేజర్ బి రాజేశ్వరరావు ను కలిసి సమస్యల గురించి చర్చించినారు. తక్కువగా ఉన్న వివిధ డెసిగ్నేషన్ల మ్యాన్ పవర్ గురించి ప్రహ్లాద్ గారితో చర్చించినారు.

డంపర్ స్పేర్ పార్ట్స్ తెప్పించి డంపర్స్ రిపేర్ చేయించాలని అలానే కొత్త డంపర్స్ వచ్చేలా చూడాలని కోరినారు.

అదేవిధంగా వర్షాకాలం దృష్ట్యా ఉద్యోగస్తులకు రైన్ కోట్లు ఇవ్వాలని మరియు వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రహ్లాద్ గారితో మరియు రాజేశ్వర్ రావు గారితో చర్చించినారు. ఉద్యోగస్తులు అందరికీ 75% ప్లేడే ఇవ్వాలని కోరినారు . స్థానిక పీవీఎన్ఆర్ సెంటెనరీ కాలనీ లో ఇంకా మెరుగుపరచవలసిన మౌలిక సదుపాయాల గురించి మరియు వివిధ సమస్యల గురించి చర్చించినారు . మైనింగ్ స్టాఫ్ సమస్యల గురించి చర్చించినారు
కమ్యూనిటీ హాల్ త్వరితగతిన పూర్తి చేయాలని కోరినారు.
వర్షాకాలంలో ఉత్పత్తి ఏ విధంగా తీస్తున్నారు అనే దాని గురించి కూడా చర్చించినారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జాయింట్ సెక్రటరీ ఎర్ర భాస్కర నాగ ప్రకాష్ ,సీతారామరాజు , అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటి , పొట్టి కిరణ్ , కలవల శ్రీనివాస్ , కిష్టారం పిట్ సెక్రటరీ బాలాజీ ,యాకూబ్ నజీర్ హమీద్ శ్రీనివాస్ అఫ్రోజ్ రాంబాబు బుల్లెట్ సురేష్ ఇక్బాల్ ఇతర ఐఎన్టీయూసీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.

**నిభందనలకు విరుద్ధంగా బుక్స్,యూనిఫాం లు అమ్ముతున్న పాఠశాలలు!!??**
**జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 1 జులై /అక్షరం న్యూస్:**



ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ విద్యను ఒక వ్యాపారంగా మార్చేస్తూ నిభంధనలకు విరుద్ధంగా పాఠశాలలోనే యూనిఫామ్స్,బుక్స్ అమ్ముతున్నా,ప్రభుత్వ నిభందనలను పూర్తిగా కాలరాస్తు పేద,మధ్యతరగతి తల్లిదండ్రుల నుండి అక్రమంగా,విచ్చల విడిగా లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అదికారులు ప్రైవేట్ పాఠశాలల వారు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని,అంతే కాకుండా నిభంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తున్న విద్యాశాఖ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ మరియు యాంటి కరప్షన్ బ్యూరో ద్వారా ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి ప్రైవేటు పాఠశాలలపై మరియు వారికి సహకరిస్తున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యారంగ సమస్యలపై జేబీపీ పార్టీ తరుపున త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

# రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న ఉద్యమకారులు

**మహబూబాబాద్ /కేసముద్రం / జూన్ 30 / అక్షరం న్యూస్ :-**
తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం, స్వరాష్ట్ర సాధనే లక్ష్యం గా ఎన్నో వీరోచిత పోరాటాలు చేసి లాటిలకు భయపడకుండా, చేరసాలలు సైతం లెక్క చెయ్యకుండా సాధించుకన్న ఈ రాష్ట్రములో ఉద్యమ కారులను ఆదుకోవడం లో పాలక వర్గాలు విఫలం చెందాయని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మండల అధ్యక్షులు చాగంటి కిషన్ ఆవేదన వ్యక్తం చేసారు. కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బగా చాగంటి కిషన్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో తెలంగాణ మలీదశ ఉద్యమ కారులకు 250చ. గ. ఇంటి స్థలం, డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం 25000రూ పెన్షన్ సాకర్యం తెలంగాణ రాష్ట్రం కొరకు ఆత్మ బలిధానం చేసిన వీరులకు ఆర్థిక సహాయం తో పాటు వారి కుటుంబానికి ఉద్యోగ సదుపాయం కల్పిస్తామని హామీలు ఇవ్వడం జరిగింది. హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించక పోవడం వారిని అవమానించాడమేనని అని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ మలిదశ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో దశల వారీగా ఉద్యమాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ



కార్యక్రం లో పూర్వ జాక్ కన్వీనర్ మోడెమ్ రవిధర్ గౌడ్, పూర్వ విద్యార్థి యువజన జాక్ కన్వీనర్ దండు శ్రీనివాస్, బాలమోహన్, సోమరాపు వెంకటయ్య,తెలంగాణ వాచ్ డాగ్ చిట్యాల వీరన్న, గాండ్ల మాలెందర్, కళాకారుడు వంగాల అశోక్, జనిగాలా పరమేష్, వేం వేంకట్ రెడ్డి, కీర్దీ సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టీ యు సి బ్రాంచ్ సెక్రటరీ బండారి సైమన్ పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన ఐ ఎన్ టీ యు సి నాయకులు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 1 జులై/ అక్షరం న్యూస్:**
పీవీకే 5మైన్ లో కాన్వేయర్ ఆపరేటర్ గా గత 40సంవత్సరాలు గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఐ ఎన్ టీ యు సి బ్రాంచ్ సెక్రటరీ బండారి సైమన్ ను వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఐ ఎన్ టీ యు సి నాయకులు కార్యకర్తలు శాల్వలు, పూల మాలలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్, ఐ ఎన్ టీ యు సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ హాజరైనారు. ఈ సందర్బంగా పదవి విరమణ పొందుతున్న సైమన్ గురించి వక్తలు మాట్లాడుతూ సైమన్ తన 40యేండ్ల సర్వీస్ లో ఎంతో క్రమ శిక్షణతో, నిబద్దతతో ఎలాంటి రిమార్కులు లేకుండా విధులు నిర్వహించడం జరిగినది.వారిని మిగతా కార్మికులు ఆదర్శనంగా తీసుకోవాలని వక్తలు కొనియాడినారు.ఈ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నవారు. ఐ ఎన్ టీ యు సి రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, రామ్మోహన్ రావు, శ్రీనివాస్, రామారావు,మెంగన్ అశోక్, నవీన్, కుమ్మ సాంబయ్య, వల్లలా సాంబమూర్తి, సీతారాం, వీరన్న, వై శంకర్, బిక్షపతి, వెంకటస్వామి, శ్రీరామ్, విజయ్,తారాచంద్,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనుల ఆపాలని ఆందోళనకు దిగిన బాధితులు.

**మహబూబాబాద్ /కేసముద్రం /జూన్ 30/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోగల స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద 8 ఫీట్ల రోడ్లను నిర్మిస్తున్న జెసిబి యంత్రాన్ని సోమవారం నాడు పలువురు బాధితులు ఆర్ అండ్ బి అధికారులతో ఆందోళనకు దిగి అడ్డుకున్నారు.. 60 ఫీట్ల రోడ్డుని నిర్మించాలని తాము కొద్దిరోజులుగా ఆందోళన నిర్వహిస్తుంటే పనులు చేయడం జెసిబి యంత్రం నిర్వాహకులను ప్రశ్నించారు. తమకు గతంలో ఎవరి ఇండ్లు, దుకాణాలు నష్టపోకుండా నిర్మాణాన్ని చేపడతామని ఎమ్మెల్యే మురళి నాయక్, గంట సంజీవరెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వారు హామీ ఇచ్చినప్పటికి రోడ్డు విస్తరణ ఎంత మేరకు చేపడుతున్నారని ప్రకటించకుండా ఇలా ఆకస్మికంగా రోడ్లు పనిచేయడం ఏమిటని ప్రశ్నించారు. రోడ్డు పనులతో ఇండ్లు దుకాణలు కోల్పోయేవారు మానసికంగా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అని అన్నారు. తమ దుకాణాలు పోతుండడంతో ఉపాధిని కోల్పోయి నిరుద్యోగులుగా మారుతున్నారు అన్నారు. ఇల్లు దుకాణలు కోల్పోయే వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రోడ్డు పనులను నిర్వహించడం సరికాదని అన్నారు. దీంతో జెసిబి యంత్రం నిర్వాహకులు మరియు ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు పనులు నిలిపివేసి అక్కడినుంచి యంత్రాన్ని తీసుకువెళ్లారు. ఈ పనులు ఇలాగే కొనసాగిస్తే దేనికైనా సిద్ధమని అధికారులకు ఈ



సందర్భంగా హెచ్చరించారు. అక్కడున్న ఆందోళన చూసి స్థానిక ఎస్సై మురలీధర్ రాజ్ తన సిబ్బందితో ఎక్కువగా గొడవలు కాకుండా చూశారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి..



**మహబూబాబాద్ / కేసముద్రం / జూన్ 30/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మండలం కొత్తూరు సమీపంలోని చెట్టు కుంట చెరువు వెనుక ప్రాంతంలో బండారి లవకుమార్ కు చెందిన పాడి గేదే విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. కేసముద్రంలో బాధిత రైతు సోమవారం నాడు మాట్లాడుతూ ఈనెల 21న మధ్యాహ్నం మేతకు వెళ్ళిన పాడి గేదే చెరువు వెనుక ప్రాంతంలోని ట్రాన్స్ఫార్మర్ సమీపంలో విద్యుత్తు సర్వీస్ వైరుకు తగిలిందని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ వద్ద ఏర్పాటుచేసిన విద్యుత్ వైరు ఫెయిల్ అయి ఉండడంతో ఆ వైరుకు తగిలిన గేదె విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేరకు గేదె కోసం వెతుకుతుండగా మరుసటి రోజు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తో గెదె మృతి చెంది ఉన్నట్లు గుర్తించినట్లు బాధితుడు తెలిపారు. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.90వేలు ఉంటుందని, నిరుపేద కుటుంబానికి చెందిన తనను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నాడు.

# పాఠశాల ఆవరణలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించడంలో ఆంతర్యం ఏమిటి.

## పలువురు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

మహబూబాబాద్ / కేసముద్రం / జూన్ 30 / అక్షరం న్యూస్:– కేసముద్రం మండలం సప్పిడిగుట్ట తండా గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ఇదే గ్రామ పరిధిలోని మాన్సింగ్ తండా ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్నారని ఈ నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆ గ్రామానికి చెందిన తండావాసులు బి రాజేందర్, బన్సీ, బాలు, రాజు, యాకు, బిక్షపతి తదితరులు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్లో సోమవారం నాడు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నప్పటికీ అక్కడ గ్రామపంచాయతీ భవనం నిర్మించడం లేదని తెలిపారు. పాఠశాల ఆవరణలో భారీ వృక్షాలను నరికివేసి భవన నిర్మాణం కోసం చదును చేశారని తెలిపారు. పాఠశాల ఆవరణలో గ్రామపంచాయతీ ఉండటం వల్ల విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడం గ్రామ సభలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు ఆటంకం పడుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ భవనం పాఠశాల ఆవరణ నిర్మించడం వల్ల విద్యార్థులకు ఆటలు ఆడుకునేందుకు స్థలం లేకుండా పోతుందని తెలిపారు. సంబంధిత మండల విద్యాశాఖ అధికారికి గాని, పంచాయతీ కార్యదర్శి గాని ఈ భవన నిర్మాణం విషయంలో పూర్తి సమాచారం లేదని అన్నారు. అధికారులకే తెలియకుండా భవనాన్ని నిర్మించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా పాఠశాల ఆవరణలో భవన



నిర్మాణాన్ని నిలిపివేసి మరోచోట గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించాలని ఈ సందర్భంగా కోరారు.

## ఐలూరి సీతమ్మకు ఘన నివాళి అర్పించిన..తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30 /తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం కుర్నవల్లి ఆయులూరి ప్రదీప్ రెడ్డి , మాతృమూర్తి ఆయిలూరి సీతమ్మ దశదిన కార్యక్రమం కుర్నవల్లి గ్రామం నందు నిర్వహించారు. ఈ దశదిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, భూక్యా అంజయ్య , పదాల లచ్చిరెడ్డి, గుండ్ల వెంకటేశ్వర్లు జమాల్ తదితరులు పాల్గొన్నారు.



## టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములును సన్మానించిన కొత్తగూడెం ప్రముఖులు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 1 జులై/ అక్షరం న్యూస్: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములును సుజాతనగర్ లోని వారి స్వగృహంలో కొత్తగూడెం ప్రముఖులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి సన్మానం చేశారు.( ఎన్ ఎస్ యు ఐ) నుంచే రాజకీయాల్లోకి వచ్చి ఎవరెన్ని ప్రలోభాలకు గురి చేసిన కూడ పార్టీని ఏ తరుణంలోనూ వదిలిపెట్టకుండా. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తు, అనునిత్యం కార్యకర్తలతో పాటుగా జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ వివాదరహితుడిగా పేరున్న సీతన్న కష్టానికి ప్రతిఫలం దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ అభివృధి కోసం కష్టపడ్డ నాగా సీతారాములు లాంటి అభ్యుదయ భావాలున్న నాయకులు మరిన్ని ఉన్నత పదవులు దక్కాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి నాయకులు వివిఎన్ కొండాస్వామి, ఆర్కే స్టూడియో అధినేత రామకృష్ణ, యాదవ హక్కుల పోరాట సమితి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బసనబోయిన వెంకటేశ్వర్లు, బూర్గుల శ్రీనివాసరావు, కంచం నాగయ్య, సాయిబాబా (మినీ ట్రాన్స్ఫోర్ట్ ) ఎల్లావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల శాంతియుత దీక్ష విజయవంతం...

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తారా...**
**లేదా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో**
**మా ఉద్యమకారుల తడాకా ఏంటో చూపించమంటారా అని హెచ్చరించిన..**
**డా" కే.వి.కృష్ణారావు**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30( అక్షరంన్యూస్)**

ఖమ్మం : తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం
రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కేంద్రం లో కొత్త బస్టాండ్ ఎదురుగ సోమవారం ఒక్కరోజు శాంతియుత దీక్ష ను నిర్వహించడం జరిగింది .
ఈ దీక్ష కార్యక్రమాన్ని సీనియర్ ఉద్యమకారుడు అర్వపల్లి విద్యాసాగర్ , సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగు నరసింహారావు
లు దీక్ష లో కూర్చున్న ఉద్యమకారులకు పూల దండలు వేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా" కే.వి.కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు కొన్ని హామీలను తమ మానిఫెస్టో లో ఆరు గ్యారంటీల పథకం లో ఆరో గ్యారంటీ గా ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడి కి 250 చ: గ: స్థలాన్ని , గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలను , అమరవీరుల కుటుంబాలకి 25,000 రూపాయల పెన్షన్ సౌకర్యం నీ ఇస్తామని పొందుపరచడం జరిగినది కానీ అమలు చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు . తెలంగాణ ఉద్యమకారుల జీవితాలు తెలంగాణ ఉద్యమం వల్ల సర్వనాశనం అయ్యాయి .
ఇక నైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తారా లేదా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మా ఉద్యమకారుల తడాకా ఏంటో చూపించమంటారా అని హెచ్చరించారు .
ఈ దీక్షకి సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగు నరసింహారావు , ఏ.ఐ.ఎస్.ఆఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇటిక్యాల రామకృష్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ దీక్ష కార్యక్రమాన్ని పొలిటికల్ జేఏసీ మాజీ ఖమ్మం జిల్లా కన్వీనర్ కూరపాటి రంగరాజు నిమ్మరసం ఇచ్చి విరమించారు .





ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం ఉమ్మడి జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , అర్వపల్లి విద్యాసాగర్ , బచ్చుల పద్మా చారి , జడల వెంకటేశ్వరావు , గుండ్లపల్లి శేషగిరి , లింగనబోయిన సతీష్ , మట్టా దుర్గా ప్రసాద్ రెడ్డి , జ్వాల నరసింహ రావు , షేక్ అబ్బాస్ , కొంద్రు రజనీకాంత్ , ఎస్.డి. బురాన్ , ఆసిఫ్ , షేక్ నాగులు మీరా , భూక్యా శ్రీనివాస్ నాయక్ , పాలకుర్తి కృష్ణ , భట్టు రాజేందర్ నాయక్ , పెళ్ళూరు విజయ్ కుమార్ , రాచమల్ల ఉమయదవ్ , రెడ్డబోయిన వరలక్ష్మి , కొరివి ధనలక్ష్మి , రమాదేవి , మేరీ , గ్లోరి , అల్లిక సంతోష్ యాదవ్ , గాలి రాము గౌడ్ , ఇనుపనూరి శ్రీను , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , కామని అనంత లక్ష్మి , ధనలక్ష్మి , స్వరూప రెడ్డి , పద్మ , యక లక్ష్మీ , అమరుడు వేణు గోపాల్ తండ్రి బాబు , షకీల్ , వి.సుందరావు , అంకాలు , రవి , సైదా , మంద వెంకటేశ్వర్లు , గాయకుడు రాము , తదితరులు పాల్గొన్నారు .

# ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా భాస్కర్ ఎంతో విశిష్టమైన సేవలు...









## డాక్టర్ సీతారాం, డాక్టర్ సుబ్బారావు, తహసిల్దార్ సురేష్ , డాక్టర్ ఐ రత్న మనోహర్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో
డాక్టర్ ఐ రత్న మనోహర్ అధ్యక్షతన గంటే భాస్కర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తల్లాడ పదవీ విరమణసన్మాన కార్యక్రమం ఘనంగా జరిగాయి..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సీతారాం, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సుబ్బారావు తహసిల్దార్ సురేష్ ముఖ్య అతిథులుగా కార్యక్రమమునకు హాజరైన..
ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో సీతారాం మాట్లాడుతూ భాస్కర్ గత ఏడు సంవత్సరాలుగా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్గా ఎంతో విశిష్టమైన సేవలు అందజేసినారని తెలియజేశారు. భాస్కర్ తల్లాడ సిబ్బందిని సక్రమమైన మార్గంలో నడిపిస్తూ సిబ్బందికి అధికారులకు మంచి సహకారాన్ని అందించి విశిష్ట సేవలు అందజేశారని తెలిపారు. సుబ్బారావు మాట్లాడుతూ భాస్కర్ ఉన్నత వ్యక్తిత్వం గల మనిషిని తన సాటి ఉద్యోగులకు ప్రజలకు విశిష్టమైన సేవలు అందజేసి ప్రజల యొక్క ఉద్యోగుల యొక్క మన్నలలో పొందాలని తెలియజేశారు.తాసిల్దార్ సురేష్ మాట్లాడుతూ భాస్కర్ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసినప్పుడు అక్కడ ఉన్న గిరిజనులకు మలేరియా నివారణ కార్యక్రమాలలో విశిష్ట సేవలు అందజేసినారని తెలిపారు.రత్న మనోహర్ మాట్లాడుతూ భాస్కర్ గత ఏడు సంవత్సరాలుగా తలాడలో పనిచేసి ప్రజల నుండి సిబ్బంది నుండి ఎటువంటి సమస్యలు లేకుండా చక్కని సమన్వయంతో పని చేయించారని తెలిపారు. పెద్ద పుల్లయ్య సూపర్వైజర్ మాట్లాడుతూ భాస్కర్ ఉద్యోగ యూనియన్ నాయకులుగా పనిచేస్తూ సిబ్బందికి ఎటువంటి సమస్య వచ్చిన అధికారుల దగ్గర చాకచక్యంగా సమస్యల పరిష్కారంలో ముందు ఉండే వారిని తెలియజేశారు.
ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సిహెచ్ఓ భాస్కర్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ యొక్క విధులను సక్రమంగా నిర్వహించినట్లయితే అధికారులతోనూ ఇటు ప్రజలతోనూ మెప్పు పొందవచ్చునని తెలియజేశారు.
తల్లాడ మండలంలోని అధికారులు, సిబ్బంది, ప్రజలు, పత్రికా విలేకరులు అందరూ చక్కగా సహకారం అందించబట్టే తన యొక్క విధి నిర్వహణను సక్రమంగా నిర్వర్తించినట్లు తెలియజేశారు. తన విధి నిర్వహణలో సహకరించిన అధికారులకు ,వైద్య ఆరోగ్య సిబ్బందికి ముఖ్యంగా తన కుటుంబ సభ్యులు అయినటువంటి శ్రీమతి గీత సహకరించబట్టే
తన యొక్క విధి నిర్వహణలో ఎంతమంది మన్ననలను పొందినట్టు తెలియజేశారు.
కార్యక్రమంలో మన కల్లూరు డివిజన్ వైద్యాధికారులు డాక్టర్ నవ్య కాంత్, డాక్టర్ అవినాష్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ నీలిమ మరియు పల్లె దవాఖాన వైద్యులు తల్లాడ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పుర ప్రముఖులు పాల్గొని భాస్కర్ ని భాస్కర్ సతీమణి గీతా దంపతులను గజమాలతో సత్కరించారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలాచూడాలి...

### కొమురంభీం ఆసిఫాబాద్ ఎస్పీ కాంతిలాల్ పాటిల్....

**ఆసిఫాబాద్ జూన్ 30 (అక్షరంన్యూస్)**

బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని కొనురంభీం ఆసిఫాబాద్ ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో ఫోన్ లో ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.



## వైరా లో సాయిబాబా మాల ధరించిన ఫోటోగ్రాఫర్ రాజు



వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డ్ లో ఉన్న సాయిబాబు గుడి నందు సాయిబాబా మాల ధరించే కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామివారి మాలను ధరించారు. ఫోటోగ్రాఫర్ రాజు స్వామి వారి మాలలు ధరించారు. ఈ మాల 11 రోజులు ఈ మాతో సాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్ వేణుగోపాల్**



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 30 (అక్షరం న్యూస్)**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.
గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు:- పాల్వంచకు చెందిన మేడిద అనిత భర్త అశోక్ గత 25 సంవత్సరాల నుండి పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని వెంగళరావు కాలనీలో కుటుంబంతో కలిసి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నామని, నిరుపేదలైన తమకు ఇప్పటివరకు ఏ ప్రభుత్వ పథకానికి మేము అర్హులం కాలేదని, తమకి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పీడీ హౌసింగ్ అధికారికి ఎండార్స్ చేశారు.
భద్రాచలం రాజుపేట కాలనీకి చెందిన ఆడాది గోపి తాను బీఎస్సీ డిగ్రీ పూర్తిచేసి ప్రస్తుతం నిరుద్యోగిగా ఉన్నానని, తన కుటుంబం ఏదో ఒక పని చేస్తేనే ఇల్లు గడుస్తున్నదని, కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారిందని కావున తనకు ఏదో ఒక ఉద్యోగం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండర్స్ చేశారు. దమ్మపేట మండలం చిల్ల గుంపు గ్రామానికి చెందిన సున్నం నాగమణి భర్త నాగేశ్వరరావు తాము కొన్ని సంవత్సరాలుగా 7 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నామని, పట్టాదారు పాస్ పుస్తకం కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ పాస్ పుస్తకం రాలేదని కావున తన దరఖాస్తును పరిశీలించి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఈ సెక్షన్ కి ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ 9వ వార్డు నందు మసీదు నిర్మించబడి తొమ్మిది సంవత్సరాలు జరిగినదని, మసీదుకు వెళ్ళదారిలో ఐదు కరెంటు స్తంభాలు ఉండగా వాటికి వీధి దీపాలు లేకపోవడం వల్ల ఆ పరిధిలో గల మసీదు గుడి మరియు చర్చికి వచ్చు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అట్టి కరెంట్ స్తంభాలకు వీధి దీపాలు అమర్చి విద్యుత్ సౌకర్యం కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం విద్యుత్ శాఖ అధికారి కి ఎండార్స్ చేశారు. చర్ల మండలం అంబేద్కర్ నగర్ కు చెందిన చింతల భాస్కరరావు తండ్రి మాలచ్చ తాము ముగ్గురం అన్నదమ్ములమని తమకు పాత చర్ల మండలం దోసిన పల్లి గ్రామంలో సర్వే నంబర్ 139 3/1 లో మా నాన్న పేరు మీద ఆరు ఎకరాలు ఉన్నదని దానిని మా పెద్దన్న ఒక్కడే పాస్ పుస్తకం చేయించుకొని సాగు చేసుకుంటున్నాడని మా తమ్ముడు కు మరియు నాకు ఒక సెంటు భూమి కూడా ఇవ్వలేదని మొత్తం తనే సాగు చేసుకుంటున్నాడని, ఇకనైనా మా ముగ్గురు అన్నదమ్ములకు ఆ భూమిని సమానంగా పంచి పాస్ పుస్తకం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం పరిపాలన అధికారికి ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం వెంగళరావు కాలనీకి చెందిన అజ్మీర కీర్తన నేను కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఎగ్జామ్ రాసానని అందులో నాకు మూడో విడతలో కూడా ప్రవేశం రాలేదని మా తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తారని మా నాన్న ఆర్థికపరంగా నన్ను చదివించే స్తోమత లేదని నాకు గురుకులాల్లో సీటు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఆర్ సిఓకు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి యూనిట్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి

**భద్రాచలం జూన్ 30 (అక్షరం న్యూస్)**

వర్షాలు పడుతున్న గిరిజన దర్బార్ లో వారి సమస్యల పరిష్కారం కోసం ఎంతో నమ్మకంతో వస్తున్న ఆదివాసి గిరిజన కుటుంబాల సమస్యలు పరిష్కరించడంతో పాటు అర్హులైన గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో వివిధ సదూర ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుండి ఆయన యూనిట్ అధికారుల సమక్షంలో అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ వీలైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. సోమవారం గిరిజనులు గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలలో గురుకులం పాఠశాల మరియు ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో సీట్లు ఇప్పించుట కొరకు, పోడు భూముల పట్టాల కొరకు, పట్టాలలో పేర్లు మార్పు కొరకు, రైతుబంధు రుణాల కొరకు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు మరియు పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు, బోరు, మోటారు కొరకు మరియు మారుమూల గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించుట కొరకు, నూతనంగా మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసుకొనుట కొరకు, దీర్ఘకాలిక జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి వృత్తి శిక్షణలు ఇప్పించుట కొరకు, తమ పంట పొలాలలో బోర్లు వేయించుకోవడానికి అనుమతి కొరకు, సౌర గిరి విద్యుత్ కలెక్షన్లు ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పించుట కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఆర్ సి ఓ గురుకులం అరుణ కుమారి, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఎస్ ఓ/ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఏపీ ఓ పవర్ వేణు,డిటిఆర్ఓఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏసియంఓ రమేష్,మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది స్వాతి, భార్గవి, జోగారావు, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాలలో 10 సూత్రాలు పాటించాలి

### ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి
### పెద్దపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లతో విద్య పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి, ప్రతినిధి జూన్-30 అక్షరం న్యూస్**

ప్రతి పాఠశాలలో 10 సూత్రాలు పాటించాలి లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.

సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లతో విద్య పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రతి పాఠశాలలో పది సూత్రాలు పాటించాలని వాటిలో

1) ప్రతి రోజు ఉపాధ్యులు మరియు విద్యార్థుల సంఖ్య ఆధారం గా %ఖీ=ూ%. వేయాలి
2) హెడ్మాస్టర్ లు మరియు టీచర్స్ సెలవులు రీజనబుల్ గా ఉండాలి
3) %వీణవీ% ప్రతిరోజూ పర్యవేక్షించాలి
4)ప్రాథమిక పాఠశాలలో %ఖీూచీ% నిర్వహించాలి
5) హైస్కూల్ లో %ూఞూ% నిర్వహించాలి
6) ప్రతి నెల 25వ తేదీన స్టాఫ్ మీటింగ్ నిర్వహించాలి
7) %ఖణ×ూజు బజూఙ్ఖవ% చేయాలి
8) %ఞూవీ% లో 60%తల్లి తండ్రులు అటెండ్ అయ్యేట్టట్టు చూడాలి
9) కాంప్లెక్స్ హెడ్మాస్టర్లంతా విధిగా క్లస్టర్ను పర్వేక్షించాలి
10) ఎఫ్ ఎల్ ఎన్ లో ఈసారి 85% టార్గెట్ రీచ్ కావాలి.

ప్రస్తుత సంవత్సరం నిర్దేశించుకున్న లక్ష్యాలు తప్పనిసరిగా చేరుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని, కనీసం 90 శాతం విద్యార్థులకు చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ అర్థం కావాలని అన్నారు. ప్రభుత్వ సర్కులర్ ప్రకారం పాఠశాలలో 10 శాతం కంటే ఎక్కువ ఉపాధ్యాయులు ఒకే రోజు సెలవు తీసుకోకుండా చూడాలని అన్నారు. ఉపాధ్యాయుల హాజరు పక్కాగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభం లోనే లక్ష్యాలను నిర్దేశించుకోని వాటి సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే వర్షాకాలం నేపథ్యంలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. వచ్చేది వర్షాకాలం కావున మధ్యాహ్న భోజనం నాణ్యత లో పరిశుభ్రంగా ఉండేలా, వండే వంటలు క్వాలిటీ గా ఉండాలని, పాఠశాలలో పిచ్చి మొక్కలు ఉంటే వెంటనే తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పీఎం షేక్, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ కోసం జూలై 8 లోపు దరఖాస్తు చేసుకోవాలి

### ... జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ -30 అక్షరం న్యూస్**

ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ కోసం జూలై 8 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇంటర్మీడియట్ ఆపై చదివి అర్ధాంతరంగా చదువు మానేసిన నిరుద్యోగ యువతుల కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ నిర్వహిస్తున్నామని, ఎన్టిపిసి జ్యోతి నగర్ లోని విక్టరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ నందు ఆరు నెలల పాటు కోర్సు ఉంటుందని, దీనికి శిక్షణ ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుందని కలెక్టర్ తెలిపారు. శిక్షణార్థులు తప్పకుండా ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ నందు అడ్మిషన్ పొందాలని, అడ్మిషన్ పరీక్ష ఫీజు అభ్యర్థుల స్వయంగా చెల్లించాలని, ఆసక్తిగల అభ్యర్థులు జూలై 8లోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 114 నందు దరఖాస్తు సమర్పించాలని , జిల్లా వెబ్ సైట్ peddapalli.telangana.gov.in నందు దరఖాస్తు ఫారం అందుబాటులో ఉంటుందని జిల్లా సంక్షేమ అధికారి ఆప్ ప్రకటనలో పేర్కొన్నారు.

## వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై నివేదిక...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### గోదావరిఖని జనరల్ ఆసుపత్రి మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై నివేదిక పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రి , వైద్య కళాశాలను వైద్య సంచాలకులు శివరాం ప్రసాద్, టీఎస్ఎంఐడీసీ ఈఈ విశ్వ ప్రసాద్ తో కలిసి హాస్పిటల్ మరియు వైద్య కళాశాలను పరిశీలించి అనంతరం కళాశాలలో నిర్వహించిన జిజిహెచ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వైద్య కళాశాల, టీచింగ్ ఆసుపత్రులలో మౌలిక వసతుల , ఫ్యాకల్టీ వివరాల పై రాష్ట్ర ప్రభుత్వం నివేదిక తయారు చేసేందుకు ప్రత్యేక కమిటీ రూపొందించిందని అన్నారు. జాతీయ వైద్య కౌన్సిల్ నియమించిన రాష్ట్ర వైద్య బృందం పర్యటించి నివేదిక తయారు చేసిందని అన్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ కమిటీ సభ్యులు, డాక్టర్ రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు ప్రశంస పురస్కారం...




**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 30 అక్షరం న్యూస్**

లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పూదరి దత్తాగౌడ్ చేసిన ఉత్తమ సేవలకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ప్రశంస పురస్కారం అందజేశారు.ఆదివారం రాత్రి మంచిర్యాల లోని వి స్క్వేర్ బాంకెట్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో దత్తాగౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది.2024-25 లయనిస్టిక్ సంవత్సరానికి గాను ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్ జిల్లాలనుండి 2258 మంది పేద ప్రజలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి వారి కళ్ళలో వెలుగులు నింపారని,ఉచిత రవాణా భోజన వసతులు కల్పించారని గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు కొనియాడారు.లయన్స్ క్లబ్ విజన్ కేర్ కు మధుమేహం పరీక్షలు మరియు మానవతావాది సేవలలో ఉత్తమ ప్రశంస పురస్కారం లభించింది.సేవా కార్యక్రమాల్లో సహకరించిన చల్మెడ ఆనందరావు ఆసుపత్రి నేత్రవైద్య విభాగాధిపతి డా.రఘు,చిదుర సురేష్,కట్కూరి సత్యనారాయణ,మదర్ ఖాన్,సయ్యద్ ఇలియాజ్,అబ్దుల్ వాసే,ఆకుల మల్లేష్,అయిలి మారుతి,ముబీన్,నిఖిల్,లావణ్య కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప గవర్నర్ లు లయన్ సింహారాజు కోదండరాములు,మోర భద్రేశం పాల్గొన్నారు.

## హెచ్ఎం కూరాకుల సైదయ్యను సన్మానించిన జర్నలిస్టులు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30/ వైరా (అక్షరంన్యూస్)**

ఏన్కూర్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన కూరాకుల సైదయ్యను జర్నలిస్టులు సన్మానించారు. సోమవారం ఏన్కూరు పాఠశాలలో పదవీ విరమణ సన్మాన సభ న్విహించారు. ఈ సందర్భంగా సైదయ్యను జర్నలిస్టులు దేవబత్తిని సీతారాములు, గొ ఢ్ల బాబురావు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లయన్ వేల్పూరి సంపత్ రావు గారికి బెస్ట్ రీజియన్ చైర్పర్సన్ అవార్డు



పెద్దపల్లి టౌన్ జూన్ 30 అక్షరం న్యూస్ లయన్స్ ఇంటర్నేషనల్ 320జి డిస్టిక్ గవర్నర్ నడిపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన తేదీ 29.06.2025 న మంచచిర్యాలలో జరిగిన కార్యక్రమంలో బెస్ట్ రీజియన్ చైర్పర్సన్ గా లయన్ వేల్పూరి సంపత్ రావు రీజియన్ 4 ప్రశంసా పురస్కారం అందుకున్నందుకు క్లబ్ తరఫున శు భాకాంక్షలు తెలిపారు లయన్ వేల్పూరి సంపత్ రావు లయన్స్ క్లబ్ పెద్దపల్లి ఎలైట్ క్లబ్ కి చెందిన సభ్యుడు కావడం మనందరికీ గర్వకారణం రాబోవు కాలంలో లయన్ వేల్పూరి సంపత్ రావు జిల్లాలో మంచి పదవులు అలంకరించి మంచి పేరు ప్రఖ్యాతలు గావించాలని క్లబ్ తరఫున మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు

## రేషన్ కార్డుల ప్రక్రియ సత్వరమే పూర్తి చేస్తున్నాం..

### భూభారతి సభల వల్లే జాప్యం..

### విలేకరులతో తల్లాడ తహశీసిల్దార్ సురేష్ కుమార్..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ జూన్ 30 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను సత్వరమే పూర్తి చేస్తున్నామని తల్లాడ తహశీల్దార్ సురేష్ కుమార్ సూచించారు. సోమవారం ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తల్లాడ మీసేవ కేంద్రాల నుంచి 1398 అప్లికేషన్స్ వచ్చాయని , వాటిలో 906 రేషన్ కార్డులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. మిగిలిన 493 రేషన్ కార్డుల్లో 300 వరకు ఆన్లైన్ చేస్తున్నామని, మరో 193 పెండింగ్ లో ఉన్నాయన్నారు. జూన్ రెండో తేదీ నుండి 20వ తేదీ వరకు భూభారతి సభలు ఉండటం వల్ల కొంత ఆలస్యం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆర్ ఐ, సర్వేయర్, ఇతర అధికారులు డిప్యూటేషన్ లో ఉండటం వల్ల కొంచెం జాప్యం జరిగిందన్నారు. మిగతావి కూడా సకాలంలోనే పూర్తి చేస్తామన్నారు. కార్డులు రానివారు ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం తనను నేరుగా కలవచ్చునని ఈ సందర్భంగా తహశీసిల్దార్

## పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామం లో పేదలకు ఇల్లు కోసం ముగ్గు పోసిన రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పేదల సొంతింటి కల నెరవేస్తున్నానియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశారు

అదనంగా వేయి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ అన్నారు. పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామంలో సోమవారం పేదల ఇళ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.లిరైతు భరోసా రైతన్నలకు కథలో పెట్టుబడి సాయం కథలో జమ చేయడం జరిగింది. రైతన్న కళ్ళల్లో సంతోషం చూడడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం..గత ప్రభుత్వంలో రైతుల పండించిన పంటలో కూడా తరుగు పెట్టి రైతుల నడ్డి విరిచిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం గత నాయకులు అని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత మన నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతన్నలకు మొహంలో చిరునవ్వు చూశామని తెలిపారు

10 లక్షలతో కొత్తపల్లి లో హనుమాన్ గుడి కటిస్తాను.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ప్రజా పాలన అనే కార్యక్రమంతో పేద ప్రజలకు న్యాయం చేస్తున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ పార్టీ పేద ప్రజలకు మోసం చేస్తూ సంక్షేమ విషయంలో ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. అలాగే 17లు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ సర్కార్ మెయిలు చేస్తుందన్నారు. రేషన్ కార్డు ద్వారా పంపించే బియ్యం పై చాలా పేద కుటుంబాలు ఆధారపడి ఉంటాయని వారికి తీవ్ర అన్యాయం చేసిన ఘనత విఆర్ఎస్ ప్రభుత్వం ఉంది అని స్పష్టం చేశారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి వారికి సమభ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు అలాగే మూడు నెలల సన్నబియ్యం ఒకేసారి అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. రేవంతన్న సర్కార్ విద్య మరియు వైద్యంపై చిత్తశుద్ధితో పని చేస్తుందని అలాగే ఐదు లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచి పేద ప్రజల వైద్యానికి తోడ్పడును అందిస్తున్నామని తెలిపారులి.



ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు అధికారులు తదితరులు ఉన్నారు



## ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 30 అక్షరం న్యూస్:**

రామగిరి మండలంలోని కల్వచర్ల లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయుడు తూము శోభన్ రావు పదవి విరమణ సందర్భంగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యక్షులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కొమురయ్య, మాజీ సర్పంచ్ గంట పద్మ మాజీ జెడ్పిటిసి వెంకటరమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఉపసర్పంచ్ కనకయ్య తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు కలిసి సమస్యలు వివరిస్తున్న స్థానికులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం న, రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ప్రజల నుండి నేరుగా వినిపిస్తున్న సమస్యలను స్వయంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు.

ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, పౌరసంఘాలు, యువత, మహిళా సమూహాలు హాజరయ్యారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలైన తాగునీటి సౌకర్యం, రహదారి మార్గాల అభివృద్ధి, డ్రైనేజ్ సమస్యలు, ఆరోగ్య సేవలు, విద్యా సదుపాయాల లోపాలు తదితర అంశాలపై వారు తమ వినతులను శాసనసభ్యునికి తెలియజేశారు. ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ప్రతి ఒక్క వినతిని ఆలకించి, సంబంధిత శాఖల అధికారులతో తక్షణం ఫోన్ ద్వారా సంప్రదించి, సమస్యల పరిష్కారానికి తగిన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ముఖ్యమైన అంశాలపై తాను ప్రత్యక్షంగా రంగంలోకి దిగుతూ, పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రజల భాగస్వామ్యంతో ప్రజా సమస్యలను విని, వాటి పరిష్కారానికి కట్టుబడి ఉండే పాలనరీతిని చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించేందుకు తనవంతు పాత్రను చక్కగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, మున్సిపల్ కార్పొరేటర్లు, పార్టీ కార్యకర్తలు, పోలీసు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఇదే విధంగా ప్రతివారం ప్రజల సమస్యలు స్వయంగా విని, సమాధానాలను అందించడానికి కార్యాలయం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ఎస్సైని సన్మానించిన ఐఎన్టియుసి నాయకులు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 30 అక్షరం న్యూస్:

రామగిరి మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై తాడవేనా శ్రీనివాసుని సోమవారం ఐ ఎన్ టి యు సి ఆర్ జి త్రీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.శాంతి భద్రతలు కాపాడే విషయంలో మా యొక్క సహాయ సహకారం ఉంటుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి కేంద్ర కార్యదర్శి ఎల్లంకి రామారావు, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ బుద్దే సదానందం ,మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి లు పాల్గొన్నారు.

## కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా సాన రామకృష్ణారెడ్డి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 30 అక్షరం న్యూస్:**

కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా సాన రామకృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పరిధిలోగల ఆదర్శనగర్ సానా గార్డెన్లో సోమవారం జరిగిన ఎన్నిక లకు320 జి. డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ మాలేటి శ్రీనివాస్ రావు, జెడ్ సి జి సునీత ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ప్రధాన కార్యదర్శిగా నల్లవెల్లి శంకర్, కోశాధికారిగా డాక్టర్ పి విజయ్ కుమార్ నియమితులయ్యారు.

అలాగే ఉపాధ్యక్షులుగా ఇనగంటి భాస్కరరావు, బోనాల వెంకటస్వామి, క్లబ్ సర్వీస్ చైర్మన్గా మచ్చ గిరి రాము, క్లబ్బు సభ్యత్వ చైర్మన్గా సిహెచ్ లింగమూర్తి, క్లబ్ మార్కెట్ చైర్ మెన్ గా జబ్బార్ ఖాన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ గా కోలేటి మారుతి, బండ సాయి శంకర్, తిమ్మరాజు శరత్ కుమార్, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ చైర్మన్ గా కోలేటి చంద్రశేఖర్, క్లబ్బు ఎల్ సి ఎఫ్ చైర్ పర్సన్ గా చొప్పరి సంతోష్ ఎన్నికయ్యారు. దీంతో నియమితులైన అధ్యక్ష కార్యదర్శులతోపాటు కోశాధికారి విజయ్ సాన రామకృష్ణారెడ్డి, నల్లవెల్లి శంకర్, పి విజయ్ కుమార్ లను, సభ్యులు ఘనంగా సన్మానించారు.

# ఎమ్మార్పీఎస్ నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా నాగరాజు ఎన్నిక..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /జూన్ 30 (అక్షరంన్యూస్) ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంస్థగ్రత నూతన నిర్మాణం 31 వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరుతూ తల్లాడ మండలం నారాయణపురం గ్రామ మాదిగల తో ఎమ్మార్పీఎస్ తల్లాడ మండల అధ్యక్షులు ఎక్కిరాల నాగేశ్వరరావు మాదిగ సమావేశం నిర్వహించారు.నూతన ఎమ్మార్పీఎస్ దిమ్మ నిర్మాణంకే స్థలం పరిశీలించి, నూతన కమిటీని ఎన్నుకున్నారు. నారాయణపురం గ్రామ కమిటీ అధ్యక్షులుగా తడికమల్ల నాగరాజు మాదిగ, ఉపాధ్యక్షుడు కాంపల్లి తంబి, అధికార ప్రతినిధి కోటా వంశీ, ప్రధాన కార్యదర్శి కోటా లక్ష్మణ్, ప్రచార కార్యదర్శి సంగిపు నాగరాజు, కార్యవర్గ సభ్యులు సంఘసాని కార్తీక్,చలిగంజి ఎలమంద, చేన్నూరి వెంకటేశ్వర్లు, తడిక మల్ల పుల్లయ్య, కోట గోపాల్ ,సంఘసాని సామ్యేల్ ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. జులై ఏడున జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావవేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

**.... రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మారం మండలంలోని నంది మేడారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన మంత్రి**



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ -30 అక్షరం న్యూస్**

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మారం మండలంలోని నంది మేడారం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,లిద ఏసిడిపి నిధులు సరిపోని పక్షంలో నంది మేడారం గ్రామంలో అభివృద్ధి పనులకు కలెక్టరేట్ నిధుల నుంచి 3 కోట్ల కలెక్టర్ మంజూరు చేశారని అన్నారు. కోటి 30 లక్షల రూపాయలను నంది మేడారం గ్రామంలో అభివృద్ధి పనులకు కేటాయించామని అన్నారు. నంది మేడారం గ్రామంలో 261 విద్యుత్ పోల్స్ తరలింపు కోసం 26 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. 80 లక్షల రూపాయల విలువ గల అంతర్గత సిసి రోడ్లు వేసుకున్నామని, మేడారం నుంచి కట్కెనపల్లి, కోర్టు వరకు సీసీ రోడ్డు పనులు నెల రోజులలో మంజూరు చేస్తామని అన్నారు. నంది మేడారం గ్రామంలో అర్హులైన 80 మంది నిరుపేదలకు మొదటి విడత కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ఇంకా ఎవరైనా అర్హులు ఉన్న తప్పనిసరిగా ఇండ్లు మంజూరు అవుతాయని, ఎవరు బాధపడాల్సిన అవసరం లేదని అన్నారు.

స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వ ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసే ఆలోచన చేస్తున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాల ద్వారా బస్సు కొనుగోలు చేసి ఆర్టీసీ కు అద్దె కు పెట్టడం జరిగిందని, దీనివల్ల ప్రతి నెల 46 వేల రూపాయల ఆదాయం లభిస్తుందని అన్నారు. పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లింగమూర్తి, ధర్మారం తహసిల్దార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన టైపిస్టు మసూద్

**...జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ -టైపిస్టు మసూద్ కు ఘన సన్మానం**

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 30 అక్షరం న్యూస్**

జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో టైపిస్టు గా పని చేస్తున్న ఎం.డి మసూద్ నేడు సోమవారం 61 సంవత్సరాల వయస్సు నిండిన నేపథ్యంలో పదవి విరమణ పొందారని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ తెలిపారు.సోమవారం జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని డి.పి.ఆర్.ఓ కార్యాలయంలో పదవి విరమణ పొందుతున్న టైపిస్టు మసూద్ కు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా లిజిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ మాట్లాడుతూ,లి గత 29 సంవత్సరాలుగా పెద్దపల్లి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో ఎం.డి. మసూద్ తన సేవలను నిర్విరామంగా అందించి నేడు పదవి విరమణ పోందుతున్నారని తెలిపారు. పదవి విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. 29 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకానికి ప్రారంభం అవుతుందని అన్నారు. ప్రజలకు వివిధ దశలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఎం.డి. మసూద్, వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నట్లు



ఇంచార్జి డి.పి.ఆర్.ఓ తెలిపారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఎం.డి. మసూద్, వారి కుటుంబ సభ్యులకు ఇంచార్జి డి.పి.ఆర్.ఓ కృతజ్ఞతలు తెలియజేశారు.

లిపదవి విరమణ పోందుతున్న ఎం.డి. మసూద్ మాట్లాడుతూ,లి టైపిస్ట్ గా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సేవలు అందించడంలో తనకు సహకరించిన అధికారులకు, సిబ్బంది, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పదవి విరమణ పొందిన టైపిస్టు ఎం.డి. మసూద్ కు పౌరసంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది, బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు.

# ఎన్టిపిసి రామగుండంలో ఎనిమిది మంది ఉద్యోగులు పదవి విరమణ




ఏకో పార్కులో వారి పేరు మీద మొక్కలు నాటారు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లో ఉద్యోగం చేస్తూ 60 సంవత్సరాలు నిండిన 8 మంది ఉద్యోగులు సోమవారం పదవీ విరమణ చేశారు. పదవీ విరమణ పొందిన వారిలో సిహెచ్ పద్మ బండారి కనకయ్య కమలాకర్ రావు ఎం శ్రీకాంత్ బి ప్రభాకర్ రావు పి శేఖర్ కే శ్రీనివాస్ ముజీఫ్ అలీ ఉన్నారు. ఎన్టిపిసి యాజమాన్యం ఆహ్వాన మేరకు ఏకో పార్క్ లో నిర్వహించిన కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ఎనిమిది మంది తమ పేరుపై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులందరినీ ఈడీ అభినందించారు. వారి కుటుంబాలను కలుసుకొని వివరాలు తెలుసుకున్నారు ఉద్యోగులందరూ తమ కుటుంబ సభ్యులతో సహా ఏకో పార్కులో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ అధికారుల సంఘం ప్రతినిధి మహేందర్ కుమార్ ఐఎన్టియుసి నాయకులు సంధినేని గోపాలరావు ఆరేపల్లి లక్ష్మీనారాయణ బి ఎం ఎస్ నాయకులు సాగర్ రాజు తదితరులు పాల్గొన్నారు

## కుక్క కాట్లు బారిన పడకుండా ఇంటింటా అవగాహన కార్యక్రమం





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 30 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

కుక్కకాటు బారిన పడకుండా జాగ్రత్త పడాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి సూచించారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం తిలక్ నగర్ ప్రాంతంలో ఇంటింటా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వీధి కుక్కలు , పిచ్చి కుక్కల బారిన పడకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను పోస్టర్ల ద్వారా ప్రదర్శిస్తూ కర పత్రాలు పంచిపెట్టారు. అనంతరం ఇందిరా నగర్ , అడ్డ గుంట పల్లి ప్రాంతాల్లో ఉన్న వ్యాపార సంస్థలకు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లపై అవగాహన కల్పించి లైసెన్స్ జారీ చేశారు. తరువాత మార్కండేయ కాలనీ రెయిన్ బో పాటశాల ప్రక్కన ప్రవహిస్తున్న నాలా లో పూడిక తొలగింపు పనులను డిప్యూటీ కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , కుమార స్వామి హెల్త్ అసిస్టెంట్ సంపత్ , మెప్మా సి ఓ ప్రియ దర్శిని , శమంతక మణి , వార్డు అధికారులు , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించిన పోలీస్ కమీషనర్

**శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూలి**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి సోమవారం ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ కె. వెంకటేశ్వర్ రావు, ఎన్ చంద్రశేఖర్, ఎం. అంజయ్య ఆర్ఐ లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు.ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్ పోర్టులో హరీష్ రెడ్డి కి ఘన స్వాగతం.. కేసులకు బెదిరింపులకు భయపడను



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అమెరికా నుండి హైదరాబాద్ కు వచ్చిన ఎన్ఆర్ఐ, వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డికి ఫౌండేషన్ సభ్యులు సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా శంషాబాద్ ఎయిర్పోర్టులో తన ఫాలోవర్స్ తో వాళ్ళ హరీష్ రెడ్డి మాట్లాడారు.. కింది స్థాయి నుంచి వచ్చిన దళిత నాయకున్నీ అని చెప్పుకునే, మహంకాళి స్వామి ఎంతమంది దళితులకు ఈ 30 ఏళ్ల నుంచి రామగుండంలో ఎంత సహాయాన్ని అందించాడో తెలుపాలన్నారు. ముందు అది చేసి తర్వాత నా గురించి మాట్లాడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రామగుండం నియోజకవర్గంలో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుందనీ, కేసులకు గాని ఈ బెదిరింపు చర్యలకు గాని దేనికి భయపడేది లేదన్నారు. గోదావరిఖని నడి చౌరస్తాలో నిలబడి ప్రశ్నించడమే నా లక్ష్యం అని, పెద్దది, చిన్న చిన్న వ్యక్తులకు నన్ను మానసికంగా దెబ్బతీసే చర్యలకు పాల్పడే చిన్న స్థాయి నాయకులను నేను పట్టించుకోననీ అన్నారు. నా లక్ష్యం వైపే నేను దూసుకెళ్తానని, ప్రజలకు మంచి జరగడం కోసం ఎంత దూరమైనా వెళ్తానని, ఎవరినైనా ఎదిరిస్తానని స్పష్టం చేశారు. దళితున్ని కాబట్టి నన్ను ఓరవడం లేదని ఆయన అంటున్నాడని, కానీ గడిచిన నాలుగేళ్లలో నా వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది దళితులకు నేను సాయాన్ని చేశానని, ఎంతమంది దళితుల ఇళ్లలో నన్ను ఇంటికి పెద్దన్నగా భావిస్తున్నారో మొదట స్వామి రామగుండం నియోజకవర్గం అంతా తిరిగి తెలుసుకుంటే మంచిదనీ హితవుపలికారు.

## అంతర్గాం కుందన పెల్లి ఆయిల్ డిపో మేనేజర్లకు సమ్మె నోటీసులు అందజేత.

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా,రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9 న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసులను ఈరోజు కుందనపల్లి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ డిపో మేనేజర్లకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు రూపాయలు నిర్ణయించాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లకు ఉరితాడు లాంటి హిట్ అండ్ రన్ సెక్షన్ (1),(2) , రద్దు చేయాలని, ఆయిల్ సెక్టార్ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రత్యేక వేతనాలు నిర్ణయించాలని, బోనస్ ఈఎస్ఐ పిఎఫ్ లపై సీలింగ్ ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం 2022 నుండి పెండింగ్లో ఉన్న జీవోలు విడుదల చేయాలని, గ్యాస్ డీజిల్ పెట్రోల్ పై ఎక్సైజ్ సుంకం తగ్గించాలని, ఆయిల్ సెక్టార్ లతో పాటు ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ నిలిపివేయాలని, తదితర డిమాండ్లతో జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆయిల్ సెక్టార్ కార్మికులు పాల్గొంటారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి, ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి పాల్గొన్నారు.

## యాదవ సోదరులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన

.... రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

లిలినిరుపేదలైన అర్హులకు సంక్షేమ పథకాల అమలు

లిలిధర్మారం మండలంలో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు

లిలిధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో మరణించిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లింపు, విద్యుత్ రంగంలో పలు వంటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ -30 అక్షరం న్యూస్**

యాదవ సోదరులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో మరణించిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లింపు, విద్యుత్ రంగంలో పలు వంట అభివృద్ధి పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,లి బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో యాదవ సోదరులను ఆదుకోవాలనే ఉద్దేశంతో మరణించిన మేకలు గొర్రెలకు నష్టపరిహారం కింద రాష్ట్ర ప్రభుత్వం తరపున 8 లక్షల 70 వేల రూపాయల పరిహారం పంపిణీ చేస్తున్నామని అన్నారు.

ధర్మారం మండలంలో యాదవ సోదరులకు విపత్కర సమయంలో ఆదుకునేందుకు పరిహారం త్వరగా మంజూరు చేసిన కలెక్టర్ కు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ధర్మారం మండలంలో యాదవ సోదరులకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. యాదవ కుర్మా గౌడ మున్నూరు కాపు సోదరులకు కమ్యూనిటీ బోనాల నిర్మాణానికి అవసరమైన నిధులను నియోజకవర్గ నిధుల నుంచి కేటాయిస్తామని అన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి తెలిపారు.

ధర్మారం మండలంలో నూతనంగా ఐటిఐ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ధర్మారం మండల ప్రజల ఆశీర్వాదంతో నేడు క్యాబినెట్ మంత్రి స్థాయికి ఎదిగానని అన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అర్హులైన నిరుపేదలకు సొంతింటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మేడారం గ్రామంలో లూజ్ వైర్ బిగింపు వంటి వివిధ విద్యుత్ శాఖ పరిధిలో 14 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.

గ్రామంలో సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను కోటి 30 లక్షల రూపాయలతో పూర్తి చేశామని అన్నారు. పేదలకు రేషన్ కార్డు సరఫరా ఇందిరమ్మ ఇండ్లు ఇతర సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రత్యేక చర్య తీసుకుంటామని అన్నారు. దేశంలో మరెక్కడా 18 నెలల కాలంలో ఇటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేసామని, పేదలకు రేషన్ కార్డుల, సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని , రైతు రుణమాఫీ జరిగిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి 15 రోజుల క్రితం చామనపల్లి గ్రామంలో 52 గొర్రెలు విద్యుత్ షాక్ తో , 20 రోజుల క్రితం బొమ్మ రెడ్డి పల్లి గ్రామంలో 100 గొర్రెలు అనారోగ్యంతో మరణించగా మంత్రి సంబంధిత పాడి రైతులను ఓదార్చి ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారని , మంత్రి ఆదేశాల మేరకు చామనపల్లి గ్రామంలో 9 మంది లబ్ధిదారులకు 3.64 లక్షల రూపాయల, బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో 5 మంది లబ్ధిదారులకు 5.1 లక్షల పరిహారం నేడు పంపిణీ చేస్తున్నామని అన్నారు. చామనపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు ఒక పేద కుటుంబం ఇండ్లు కాలి పోయిన సంఘటన మంత్రి దృష్టికి రాగా వెంటనే వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ధర్మారం మండలంలో 600 మాది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. నంది మేడారం గ్రామంలో లూజ్ విద్యుత్ వైర్లు, ట్రాన్స్ ఫార్మర్ సమస్యలు , ఇంటి పైన హ్యాంగింగ్ విద్యుత్ తొలగింపు వంటి అభివృద్ధి పనులను 14 లక్షల రూపాయలతో చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , ధర్మారం తహసిల్దార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ రామగుండం ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ సెలవులు అలవెన్స్ ఇవ్వడానికి అంగీకారం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం

ఎన్టీపీసీ రామగుండంలో 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ఫొటోవోల్టాయిక్ ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యకు పరిష్కారం లభించింది. సోమవారం మంచిర్యాలలోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) కార్యాలయంలో తుది రాజీ ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం కునమ్మెనీ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కాంట్రాక్టు సంస్థ మరియు పెద్దపల్లి జిల్లా కాంట్రాక్ట్ కర్మికుల సంఘం మధ్య జరిగిందిగా అధికారికంగా ప్రకటించారు. ఒప్పందం ప్రకారం, సంస్థలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్, వేతనంతో కూడిన సెలవులు మరియు ఉద్యోగ రద్దుకు సంబంధించిన పరిహారాల చెల్లింపుపై స్పష్టత ఏర్పడింది.ఇటీవలి కార్మిక సంఘం నిరసనల నేపథ్యంలో 84 మంది కాంట్రాక్ట్ కార్మికులను జూన్ 18న తొలగించడంతో అక్కడి పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ అంశంపై విభేదాలు తీవ్రమవడంతో రాజీచర్చల అవసరం ఏర్పడింది. ఎన్టిపిసి రామగుండం వద్ద నెలకొన్న ఈ పారిశ్రామిక వివాదాన్ని పరిష్కరించేందుకు మంఛేరియల్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) నేతృత్వంలో రాజీచర్చలు జరిగాయి.

ఈ చర్చలలో కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులు

జి. శివరామరాజు (మేనేజర్ -హెచ్ఆర్)

కె. రమేష్ (సైట్ ఇన్‌చార్జ్)

యూనియన్ (పెద్దపల్లి జిల్లా కాంట్రాక్ట్ కర్మికుల సంఘం):

చి. శంకర్ (జనరల్ సెక్రటరీ)

బి. బుచయ్య (బ్రాంచ్ సెక్రటరీ)

మో. సాజిద్ (సెక్షన్ ప్రెసిడెంట్)

ఎం. రమేష్ (సెక్షన్ సెక్రటరీ) హాజరయ్యారు.

భారత్ హెవి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ) ద్వారా ఎన్ టి పి సి రామగుండం 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌కు ఆపరేషన- మెయింటెనెన్స్ కాంట్రాక్టు కేటీపిఎల్ సంస్థకు 36 నెలల పాటు నవంబర్ 2022లో ఇవ్వబడింది. ఈ ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులు గత కొన్ని నెలలుగా సమస్యలు ఎదుర్కొంటున్నారు. వాటన్నింటికీ సోమవారం రాజీచర్చలతో ముగింపు లభించడం గమనార్హం.ఈ ఒప్పందంతో పాటు కార్మికులకు న్యాయం జరగడంతో పాటు ప్లాంట్ పనులు పునఃప్రారంభం అయ్యే అవకాశం ఉందని అంచనా.ఎన్టీపీసీ రామగుండం కార్మికుల సమస్యలు పరిష్కారమవుతున్నాయి

బోనస్, సెలవుల నగదు, వేతన నిర్మాణం, ఉద్యోగుల తిరిగి నియామకం అంశాల్లో కీలక ఒప్పందం జరిగింది.

1. 2024-25 ఆర్థిక సంవత్సరానికి బోనస్ చెల్లింపు:

ఎంపికైన కార్మికులకు కనీసం మౌలిక వేతనాలపై 8.33% బోనస్ చెల్లించనుంది. ఇది రెండు విడతలుగా చెల్లించనున్నారు:

మొదటి విడత: 30.07.2025 లోగా

రెండో విడత: 30.08.2025 లోగా

2. సెలవుల నగదు బకాయిల పరిష్కార

2022 నవంబర్ నుంచి 2025 మార్చి మధ్యకాలంలో జమ అయిన సెలవుల నగదు (వేతనంలో 5% హోదాలో) బకాయిలు రెండు విడతల్లో చెల్లించనున్నారు:

మొదటి విడత: 30.07.2025 లోగా

రెండో విడత: 30.08.2025 లోగా

3. వెతన నిర్మాణంలో మార్పు (2025 ఏప్రిల్ నుండి):

ఏప్రిల్ 2025 నుండి ప్రతి నెలా వేతనంలో 17.44% అదనపు స్థిర చెల్లింపుగా చేర్చనున్నారు. ఇందులో:

బోనస్: 8.33%

సెలవుల నగదు: 5.00%

రెట్రెన్చ్‌మెంట్ చెల్లింపు: 4.11%

ఈ మార్పులు మే 2025 వేతనంతో సహా ప్రతి నెలా చెల్లించబడతాయి. ఏప్రిల్, మే నెలల బకాయిలను జూన్ 2025 వేతనంతో కలిపి చెల్లించనున్నారు.

4. 84 మంది ఉద్యోగుల తిరిగి నియామకం:

తొలగించబడిన 84 మంది కార్మికులను వెంటనే తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కాంట్రాక్టర్ అంగీకరించారు.

ఈ ఒప్పందంపై కాంట్రాక్టర్ సంస్థ , కార్మిక సంఘాలు మరియు సైట్ ఇన్‌చార్జి అధికార ప్రతినిధులు సంతకాలు చేశారు.



## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### .... అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 30 అక్షరం న్యూస్**

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పెద్దపల్లి మండలం పెద్ద బొంకూరు గ్రామానికి చెందిన రమేష్ తనకు గ్రామ శివారు లో మొత్తం 2 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, దీనికి పట్టా పుస్తకం సైతం ఉందని, రైతు బంధు పథకం అమలు కావడం లేదని, తనకు రైతు బంధు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వ్యవసాయ అధికారిక రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగుండం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన వేల్పుల అనూష తమకు అర్హతలు ఉన్నప్పటికీ గృహ జ్యోతి పథకం అమలు కావడంలేదని, గృహ జ్యోతి పథకం అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్ఈ విద్యుత్ శాఖ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పెద్దపెల్లి పట్టణంలోని తాజ్ కాలనీ రోడ్డు కు చెందిన అస్మిత్ జహన్ తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు

# బిజినెస్






## పన్ను చెల్లింపుదార్లకు అలర్ట్.. ఎల్‌టీసీజీ రూ.1.25 లక్షల లోపు ఉంటే

మీరు పన్ను చెల్లిస్తుంటారా? షేర్లు అమ్మితే లాభాలు వచ్చాయా? అయితే, మీకో గుడ్ న్యూస్! రూ. 1.25 లక్షల లోపు లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ.. షేర్లు, వంటివి విక్రయించగా వచ్చిన లాభం) ఉన్న వారు ఇకపై ఐటీఆర్-1 (సహజ్) లేదా ఐటీఆర్-4 (సుగమ్) ద్వారా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు దాఖలు చేయొచ్చని సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ) తాజాగా వెల్లడించింది. ఇప్పటివరకూ ఎల్‌టీజీసీ ఎంత స్వల్పంగా ఉన్నా పన్నుచెల్లింపుదార్లు సంక్లిష్టమైన ఐటీఆర్-2 ద్వారా రిటర్నులు దాఖలు చేయాల్సి వచ్చేది. దీంతో, చిన్న మదుపర్లు, జీతాలు పొందే ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇక వార్షిక ఆదాయం 50 లక్షల లోపు ఉన్నవారికి మాత్రమే ఈ మినహాయింపు వర్తిస్తుందని సీబీటీటీ పేర్కొంది. సెక్షన్ 112ఏ పరిధిలోని ఎల్‌టీసీజీ అంటే.. ఈక్విటీ షేర్లు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్, బిజినెస్ ట్రస్ట్ యూనిట్స్, ఇతరత్రా విక్రయాలపై వచ్చిన లాభాలకే ఇది వర్తిస్తుందని వెల్లడించింది. సీబీటీటీ ప్రకటన ప్రకారం, ఎల్‌టీసీజీ రూ. 1.25 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఎప్పటిలాగే ఐటీఆర్-2 లేదా ఐటీఆర్ -3 రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. స్వల్పకాలిక క్యాపిటల్ గెయిన్స్, స్థిరాస్థుల అమ్మకం ద్వారా లాభాలు, గతేదాడి నష్టాలను క్యారీ ఫార్వర్డ్ చేసిన సందర్భాల్లోనూ యథాప్రకారం మునుపటి పద్ధతిలోనే ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ నిర్ణయంతో చిన్న మదుపర్లు, ఉద్యోగులకు మేలు చేకూరనుంది. ఐటీఆర్ ఫైలింగ్ సులభతరం కానుంది.



## దిగొచ్చిన పసిడి..

బంగారం.. భారతీయ సంప్రదాయంలో ఒక భాగం. పండగలు, పెళ్లిళ్లకు ఎంతో కొంత పసిడి కొనుగోలు చేయడం మనోళ్ల ఆనవాయితీ. ఒక దశలో భారీగా పెరిగి ఒక లక్ష రూపాయలకు దగ్గరలో చేరుకున్న పసిడి ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. గురువారం ఒక్క రోజు తులం బంగారం రూ. 2,300 తగ్గింది.

బంగారం ధరలు గురువారం భారీగా తగ్గాయి ఒక్క రోజులోనే తులం బంగారం రూ. 2,300 తగ్గింది. మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం రూ. 95,700 ఉండగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 87,750గా ఉంది. ఇక కిలో వెండి దర రూ. 99,900 పలుకుతోంది. బంగారం ధరలు ఒక దశలో భారీగా పెరిగి ఒక లక్ష రూపాయలకు దగ్గరలో చేరుకుంది. అక్కడ నుంచి తగ్గుముఖం పట్టింది. బంగారం ధరలు తగ్గడానికి ప్రధానంగా అంతర్జాతీయంగా ఉన్నటువంటి పరిస్థితులు కారణంగా చెప్పవచ్చు. దీనికి తోడు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసినటువంటి ప్రకటన కారణంగా స్టాక్ మార్కెట్స్ పాజిటివ్‌గా స్పందిస్తున్నాయి. చైనాతో వాణిజ్య చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని ఇటీవల డోనాల్డ్ ట్రంప్ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అలాగే ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కారణంగా బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులు ఇలాగే కొనసాగినట్లయితే బంగారం ధరలు భారీగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. డాలర్ విలువ పెరిగే కొద్దీ బంగారం ధర భారీగా తగ్గుతుందని కూడా సూచన చేస్తున్నారు.

కొనుగోళ్లలో అదే జోరు...కాగా అక్షయ తృతీయ రోజున పసిడికి డిమాండ్ తగ్గలేదు. బుధవారం (ఏప్రిల్ 30) బంగారం కొనుగోళ్లు భారీగానే జరిగాయి. అక్షయ తృతీయ రోజున బంగారం కొనుగోలు చేస్తే మంచి జరుగుతుందని భావిస్తారు. అందుకే మార్కెట్లో అధిక ధరలు ఉన్నప్పటికీ కొనుగోళ్లు ఏ మాత్రం తగ్గలేదు. గత ఏడాది కాలంలో బంగారం ధరలు వేగంగా పెరుగుతూ ప్రస్తుతం తులం బంగారం రూ.లక్షకు చేరువలో ఉంది. అయినప్పటికీ, ఈ అక్షయ తృతీయ నాడు బంగారం, వెండి కొనుగోళ్లు చురుగ్గానే సాగాయని ఆభరణాల వర్తకులు చెబుతున్నారు. విక్రయాల పరిమాణం మాత్రం గత ఏడాదిలాగే 20 టన్నుల స్థాయిలో ఉండవచ్చని అసోసియేషన్ చైర్మన్ రాజేశ్ రోక్డే అన్నారు. బంగారం స్వచ్ఛమైనదా కాదా, ఇలా చెక్ చేయండి.. బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) హాల్ మార్కులను ఇస్తుంది. 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో రాగి, వెండి, జింక్ వంటి 9% ఇతర లోహాలను కలిపి ఆభరణాలు తయారు చేస్తారు. 22 క్యారెట్ల బంగారం 0.916 స్వచ్ఛతను కలిగి ఉండాలి (22/24 = 0.916). 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. 24 క్యారెట్ల బంగారంలో ఎలాంటి కల్తీ ఉండదు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## బాధ్యతల్లో బందీ!

కార్పొరేట్ సంస్థల విజయాల్లో మహిళా నాయకులు కీలకపాత్ర పోషిస్తున్నారు. అదే సమయంలో.. వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మాత్రం వెనకబడి పోతున్నారు. నాయకత్వ బాధ్యతల్లో ఉన్న మహిళలు.. ఆ విధుల్లో బందీలుగా మారుతున్నారు. అనేక మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ఈ విషయాలను పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సంస్థల అభివృద్ధి కోసం కృషిచేస్తున్నవారి శ్రేయస్సును కార్పొరేట్ సంస్థలు గాలికి వదిలేస్తున్నాయని విమర్శిస్తున్నాయి.

కార్పొరేట్ సంస్థలను విజయతీరాలకు చేర్చాలంటే ఎన్నో అడ్డంకులను అధిగమించాలి. మరెన్నో సవాళ్లను ఎదుర్కోవాలి. ఈక్రమంలో నాయకత్వ స్థానాల్లో కీలకంగా ఉన్న మహిళలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారట. ఈ సమస్య కంటికి కనిపించకుండా.. చాపకింది నీరులా విస్తరిస్తున్నదట. ఫలితంగా, లేడీబాస్‌లు ఎక్కువగా బర్న్ అవుట్ అవుతున్నారు. ఈ సంక్షోభం.. భవిష్యత్తులో తీవ్రమైన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉన్నదని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం.. మహిళలు ద్విపాత్రాభినయం చేయడమేనని చెబుతున్నారు. నాయకత్వ స్థానాల్లో ఉన్న మహిళలు.. వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడంతోపాటు ఊపిరి సలపని పనులతో సతమతం అవుతుంటారు. అదే సమయంలో ఇంటి బాధ్యతలను కూడా నిర్వహిస్తుంటారు. ఇక పురుషులతో పోలిస్తే.. మహిళా నాయకులపైనే అధిక అంచనాలు ఉంటున్నాయి. ఈ కారణం కూడా వారిపై ఒత్తిడిని పెంచుతున్నదని ప్రముఖ కన్సల్టింగ్ సంస్థలు నిర్వహించిన అధ్యయనాల్లో తేల్చాయి. ఉన్నత స్థానాల్లో ఉండే పురుషుల్లో 31శాతం మంది మెంటల్లీ బర్న్ అవుట్ అవుతుండగా.. మహిళల వాటా 43 శాతం ఉన్నదని వెల్లడిస్తున్నాయి. పెద్దస్థాయిలో పని ఒత్తిడిని ఎదుర్కొంటున్న మహిళల్లో హృద్రోగాలు వచ్చే అవకాశం 50% ఎక్కువగా ఉన్నదని తేలింది. ఆందోళన, నిరాశలో కూరుకుపోయే ప్రమాదం పురుషులతో పోలిస్తే.. 1.6 రెట్లు ఎక్కువట. అధిక ఒత్తిడితో పనిచేసే మహిళల్లో నిద్రలేమి, జీవక్రియలు మందగించడం, రోగ నిరోధక వ్యవస్థ పనితీరు కూడా తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది. బర్న్ అవుట్స్.. రక్తపోటు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా హెచ్చరిస్తున్నది. అయితే.. మహిళా నాయకుల్లో ఈ వర్క్ ఓవర్‌లోడ్, బర్న్ అవుట్‌ను పరిష్కరించడం కేవలం వ్యక్తిగత బాధ్యత కాదనీ, నేరుగా ఎదుర్కోవాల్సిన సంస్థాగత సవాలు అని అంటున్నారు మానసిక నిపుణులు. కార్పొరేట్ కంపెనీలు తమ మహిళా నాయకుల ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి విశ్వసనీయ వ్యూహాలను అభివృద్ధి చేయాలని సూచిస్తున్నారు. సౌకర్యవంతమైన పని వసతులు, మానసిక ఆరోగ్య వనరులు, నిర్మాణాత్మక మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించాలని చెబుతున్నారు. చివరగా.. వ్యాపారంలో విజయం సాధించాలంటే.. దానికి నాయకత్వం వహించేవారి ఆరోగ్యంపైనా శ్రద్ధ చూపాలి. అందులోనూ మహిళలపై మరింత ఎక్కువ ఫోకస్ పెట్టాలి. వారి ఆరోగ్యం, మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే సంస్థలు.. అగ్రశ్రేణి ప్రతిభను నిలుపుకోవడంతోపాటు మరింత స్థిరమైన అభివృద్ధిని సాధిస్తాయని నిపుణులు చెప్పుకొస్తున్నారు.



## నడకే దివ్యౌషధం



జీవనశైలిలో మార్పులు, శారీరక శ్రమ తగ్గడం వల్ల.. హృద్రోగ బాధితులు పెరుగుతున్నారు. 30 ఏండ్లకే గుండె జబ్బులను స్వాగతిస్తున్నారు. ఇలాంటివారు సరైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, నడకను దినచర్యలో భాగం చేసుకుంటే.. హృదయం తేలికపడుతుందని అంటున్నారు. రోజూ కనీసం అరగంట వాకింగ్ చేస్తే.. ఆరోగ్యాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చని చెబుతున్నారు. గుండె జబ్బు వచ్చిందంటే.. వ్యాయామానికి దూరం అవుతుంటారు. కేవలం మందులు, ఆహారంలో జాగ్రత్తలతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అనుకుంటారు. వ్యాయామం చేస్తే గుండెపై భారం పడుతుందనీ, ఇట్టే అలసిపోతామని అనుకుంటారు. కానీ, హృద్రోగులకు నడకకు మించిన వ్యాయామం లేదు. మందులు, ఆహారంతోపాటు రోజూ అరగంట నడక వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. మొదటి ఐదు నిమిషాలు చాలా నెమ్మదిగా నడవాలి. దీంతో వ్యాయాయానికి శరీరం సిద్ధమవుతుంది. నిదానంగా వేగాన్ని పెంచుకుంటూ పోవాలి. మళ్లీ వేగాన్ని నెమ్మదిగా తగ్గించుకుంటూ రావాలి. అలాకాకుండా ఒకేసారి నడక వేగాన్ని తగ్గిస్తే.. తలతిరగడం లాంటి సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది. ఎక్కువ వేగంతో తక్కువ దూరం నడవడం కన్నా.. తక్కువ వేగంతో ఎక్కువ దూరం నడిస్తే మంచి ఫలితం ఉంటుంది. కడుపు నిండా తిన్న తర్వాత వాకింగ్ చేయడం అంతమంచిది కాదు. నడక వల్ల గుండె వేగంతోపాటు శ్వాసరేటు క్రమబద్ధంగా పెరుగుతుంది. రక్తంలో ఆక్సిజన్ స్థాయులూ పెరిగి.. గుండె, ఊపిరితిత్తులు బలోపేతం అవుతాయి. రోజూ అరగంట నడవడం వల్ల రక్తపోటు తగ్గడంతోపాటు, రక్తంలో గ్లూకోజ్ అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కండరాల సామర్థ్యం మెరుగవుతుంది.

## పెసర ఉప్మా బైట్స్

పెసర ఉప్మా బైట్స్ కోసం పెసలు, బియ్యం కలిపి రెండు గంటల పాటు నానబెట్టుకోవాలి. తర్వాత పచ్చిమిరప, అల్లం, జీలకర్ర, కొద్దిగా ఉప్పు వేసి గ్రైండ్ చేసి పక్కకు పెట్టుకోవాలి.

పెసర ఉప్మా బైట్స్



కావలసిన పదార్థాలు

ఉప్మారవ్వ: కప్పు
పెసర్లు: రెండు కప్పు
బియ్యం: అరకప్పు
జీలకర్ర: పావు స్పూను
అల్లం : చిన్న ముక్క
పచ్చిమిరపకాయలు: రెండు
పోపు గింజలు: స్పూను
నూనె: టేబుల్ స్పూను
ఉప్పు: తగినంత

తయారీ విధానం

పెసర ఉప్మా బైట్స్ కోసం పెసలు, బియ్యం కలిపి రెండు గంటల పాటు నానబెట్టుకోవాలి. తర్వాత పచ్చిమిరప, అల్లం, జీలకర్ర, కొద్దిగా ఉప్పు వేసి గ్రైండ్ చేసి పక్కకు పెట్టుకోవాలి. పొయ్యి మీద చిన్న గిన్నె పెట్టి అందులో నూనె వేసి కాగాక పోపు గింజలు వేయాలి. అందులో రెండున్నర కప్పుల నీళ్లు పోసి, ఉప్మాకు తగినంత ఉప్పు వేసి ఉప్మారవ్వ పోసి ఉండలు కట్టకుండా కలపాలి. ఉడికిన తర్వాత దించేయాలి. ఇది కాస్త జారుడుగా ఉంటే మేలు. ఇప్పుడు పొయ్యి మీద పెనం పెట్టి పెసరపిండి అట్టు పోసి, ఉప్మా దాని మీద పల్చగా రాయాలి. తీసిన తర్వాత రోల్‌లాగా గుండ్రంగా చుట్టి, రెండు అంగుళాల ముక్కలుగా కోసి మరోసారి పెనం మీద రెండు వైపులా వేయించాలి. చట్నీతో సర్వ్ చేస్తే టిఫిన్ పెసరట్టు కాస్తా స్నాక్ పెసర ఉప్మా అయిపోతుంది!

## జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలి

- పత్రికల ఎంప్యానల్ మెంట్ వెంటనే చేపట్టాలి
- తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.
- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జెయు) హనుమకొండ జిల్లా కమిటీ ఎన్నిక.



హనుమకొండ / హనుమకొండ టౌన్ / జూన్ 30 / అక్షరం న్యూస్ – : ప్రజాస్వామ్యంలో మూల స్తంభాలలో నాలుగవ స్తంభం లాంటి జర్నలిస్టులపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో దాడులు పునరావృతం అవుతున్నాయని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా కమిటీ ఎన్నిక జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడుల నిరోధానికి ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించే అమలు చేయడం వల్ల దాడులను నివారించవచ్చు నని సూచించారు. ప్రభుత్వం ఎప్పటి కప్పుడు తాత్కాలికమైన నిర్ణయాలు తీసుకోకుండా జర్నలిస్టుల సంబంధిత అవసరాలను పరిగణలోకి తీసుకొని ఒక సమగ్రమైన మీడియా పాలసీని రూపొందించి దేశానికే ఆదర్శంగా నిలవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన తో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన పత్రికలు, చానల్స్ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు అదే విధంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్థానిక పత్రికల ఎం ప్యానల్ ఎంపానెల్ మెంట్ వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని అన్నారు. ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టుల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తి గత ప్రయోజనాలకే పరిమితమయ్యాయని ఆయన విమర్శించారు. అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.హన్మకొండ జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడిగా ముత్తోజు రాము, ప్రధాన కార్యదర్శిగా దొరి హరికృష్ణ , కోశాధికారిగా గణపనేని చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులుగా పబ్బు రాజ్ కుమార్, ఆర్.అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శులు దాడి బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మంద సదానందం, బెల్లంపల్లి చరణ్ ,ఈసీ మెంబర్లుగా గోక శ్రవణ్, పొన్నాల సురేష్ లు ఎన్నికయ్యారు.

## దొడ్డ సాందీపులకు నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారెళ్ల లక్ష్మణరావు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ జూన్ 30 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన దొడ్డ సాందీపులు ఇటీవల మరణించారు. సోమవారం అన్నారుగూడెం గ్రామంలో దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు హాజరై చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దొడ్డ శాందీపులు క్లాస్మేట్ కావడంతో మారెళ్ళ లక్ష్మణరావు కొంచెం భావోద్వేగానికి లోనైనారు. నివాళులర్పించిన వారిలో ఎల్లంకి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి సత్యనారాయణ, ఎలమద్ది జనార్ధన్, గుమ్మా వలరాజు ఉల్లి పార్థసారథి, తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన చర్యలు..

- గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు..
- సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత..
- నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమీషనర్..







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30 (అక్షరంన్యూస్)

రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.సోమవారం పోలీస్ కాన్ఫరెన్స్ హల్లో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు, విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ సమీక్ష జరిపారు.

సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో వైరా, కల్లూరు డివిజన్ పరిధిలోగుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్ చేయడం ప్రమాదానికి కారణమని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో డ్రంకన్ %డ% డ్రవ్ తనిఖీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. పెద్ద వాహనాలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలకు వెనుక వైపు రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అదేవిధంగా ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయినప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీ కొట్టడంతో ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది కాబట్టి ముందస్తు రోడ్ల పై వాహనాలు అపకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అదేవిధంగా అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని చీటీల పేరుతో పలువురు చిట్ వ్యాపారులు బాధితులను మోసం చేస్తున్నారని అనేక ఫిర్యాదు వస్తున్నాయని దీనిపై దృష్టి పెట్టాలని అన్నారు.

నేరాలు నియంత్రణ, చోరీ సొత్తు రికవరీల్లో వేగం మరింత పెంచాలని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఎవ్వరీని ఉపేక్షించవద్దన్నారు.

నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాత్రిళ్లు గస్తీళ్లు పెంచి దొంగతనాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జూదం, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం దృష్టి సారించాలని సూచించారు.

టెక్నాలజీని ఉపయోగించి కేసులను త్వరగా ఛేదించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జీషీటుకు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై రివ్యూ నిర్వహించారు.

డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తూ సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగంగా స్వచ్ఛందంగా ప్రజల భాగస్వామ్యం కావాలని సూచించారు.

జిల్లాలో గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.యువత డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని,డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే

మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ (ఏఆర్)కుమారస్వామి, విజయాబాబు, ఏసీపీలు రమణమూర్తి,తిరుపతి రెడ్డి, రఘు,రవి, సర్వర్, సుశీల్ సింగ్, నర్సయ్య పాల్గొన్నారు.

# పేదలకు గృహవసతి కల్పించడంలో దేశానికే తెలంగాణ తలమానికం..

- ఇప్పటివరకు 3 లక్షల ఇండ్ల మంజూరు..
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30( అక్షరంన్యూస్)

హైదరాబాద్ :- నిరుపేదలకు గృహ వసతి కల్పించడంలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం తలమానికంగా నిలిచేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వంకూడా 5లక్షల రూపాయిలతో ఇండ్లను నిర్మించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇండ్లతో సంబంధం లేకుండా రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. పేదవాడికి మరింత చేయూత ఇవ్వాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఒక్కో ఇంటికి

40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపై సోమవారం మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

పేదవారికోసం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా రాష్ట్రంలో గుడిసెలు అనేవి లేకుండా చేయాలన్నదే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్వరాష్ట్రంలో సొంత ఇంటి కోసం నిరుపేదలు కన్న కలలు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల కలగానే మిగిలిపోయాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పేదలు కన్న కలలను సాకారం చేస్తోందన్నారు.

ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున 22,500 కోట్ల రూపాయిలతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఇప్పటి వరకు 3 లక్షల ఇండ్లను మంజూరు చేశామని ఇందులో 1 లక్షా 23 వేల ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లుల కోసం లబ్దిదారులు ఎదురు చూడాల్సిన పరిస్థితి లేకుండా ప్రతి సోమవారం నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకే నిధులను జమచేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో కొన్ని జిల్లాల పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ కొలిక్కివచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలని ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని వీలైనంత త్వరలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు వరంగల్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, తదితర పట్టణాలలో కూడా ఇదే విధానాన్ని అమలుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# డిల్లీలో ఖమ్మం జిల్లా వాసి డాక్టర్ గండు హరి కిషోర్ కు అరుదైన పురస్కారాలు....

**బాలీవుడ్ యాక్టర్ విందు ధారా సింగ్ చేతుల మీదుగా భారతీయ పద్మ భూషణ్ , సాహిత్య సేవారత్న సమ్మాన్ అవార్డులను అందుకున్న డాక్టర్ గండు హరికిశోర్..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30/ వైరా (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాకు చెందిన యువకుడికిదేశ రాజధాని హస్తినలో రెండు అరుదైన పురస్కారాలు వరించాయి..ఒకవైపు సంస్కృత భాషలో శివపురాణం అనే పుస్తకాన్ని రచించిన తొలి యువకుడిగా మరోవైపు ఆస్ట్రాలజీ న్యూమరాలజీ ఫేస్ రీడింగ్ తనదైన విభాగాలలో అందేవేసిన చేయి వలె సుప్రసిద్ధ యువ ఆస్ట్రాలజిస్ట్ గా తెలంగాణ బిడ్డ ఖమ్మం జిల్లా వాసి అనేక అంతర్జాతీయ జాతీయ అవార్డులు పొందారు..తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ గండు హరి కిషోర్ 2011లో నేషనల్ సాంస్కృట్ యూనివర్సిటీ తిరుపతిలో సంస్కృత పురాణ ఇతిహాస విభాగం శివపురాణం, ధార్మికతత్వాలు అనే అంశంలో భారతదేశంలోనే పిహెచ్ డి పట్టా పొందిన తొలి యువకుడుగా, తెలంగాణ బిడ్డ డాక్టర్ గండు హరికిషోర్ ఖ్యాతి గడించారు..సంస్కృత భాషలో శివపురాణం అనే పుస్తకాన్ని రచించి, రచయిత, ఆస్ట్రాలజిస్ట్, న్యూమరాలజిస్ట్, ఫామిస్ట్, ఫేస్ రీడర్, విభాగాలలో నిష్ణానితులుగా అనేక జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందిన డాక్టర్ గండు హరి కిషోర్ కు దేశ రాజధాని ఢిల్లీలోనీ షాహ్ ఆడిటోరియంలో శనివారం ప్రపంచ సాంస్కృతిక అండ్ పర్యావరణ,పరిరక్షణ, కమిషన్ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో భారతీయ పద్మభూషణ్, సాహిత్య సేవా రత్న సమ్మాన్ అవార్డును రిటైర్డ్ లెఫ్ట్ నె%శీ%ట్ కల్నల్ త్యాగి, బాలీవుడ్ యాక్టర్ విందు ధారా సింగ్, రష్మీ సింగ్ ఐఎఎస్, చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు..

ఈ సందర్భంగా అవార్డుల గ్రహీత గండు డాక్టర్ గండు హరి కిషోర్ మాట్లాడుతూ..దేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ సంస్థ 2 అవార్డులను తనకు వరించడం మాటల్లో చెప్పలేనిదని, నా సేవలు పట్ల ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచాయని అన్నారు. తనను వెన్నుగట్టి ప్రోత్సహిస్తున్న వారికి శ్రేయోభిలాషులకు, జర్నలిస్టులకు మిత్రులకు

తన గురువులకు రాజకీయ విశ్లేషకులకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ ఇతర ఉన్నతాధికారులకు ఈ అవార్డును అందజేసిన ముఖ్య అతిథులకు సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు..ప్రపంచ దేశాల నుంచి వివిధ విభాగాలలో నిష్ణానితులైన వారికి అందజేసే పురస్కారాలు మన ఖమ్మం జిల్లా వాసి డాక్టర్ గండు హరికిశోర్ కు వరి%శీ%చడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి





- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణి కార్యక్రమానికి తప్పనిసరిగా జిల్లా అధికారులు హాజరు కావాలి...
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం )స్టాఫ్ రిపోర్టర్ జూన్ -30 (అక్షరంన్యూస్)

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యతగా భావించి, ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరు కావాలని అన్నారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించాలని, జిల్లా అధికారులు తమ పరిధిలోనీ సమస్య పరిష్కారం వెంటనే చేయాలని, సమస్య పరిష్కరించలేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ, దరఖాస్తుదారునికి తెలపాలని సూచించారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో మానవీయకోణంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అధికారులు పకడ్బందీగా పాటించాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు వారి వారి శాఖ పరిధిలో సమీక్ష చేయాలని, పరిష్కారం నాణ్యతతో చేపట్టాలని, దరఖాస్తుల పరిష్కారం నాణ్యతపై, అదనపు కలెక్టర్ 5 శాతం ప్రజావాణి దరఖాస్తులను క్రాస్ చెక్ చేస్తారని అన్నారు.

ప్రతి జిల్లా అధికారి తన పరిధిలో జరిగే అభివృద్ధి, సంక్షేమ పనులకు సంబంధించి వివరాలు సిద్దం చేయాలని అన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే సీఎస్ వీడియో సమావేశాలకు అవసరమైన నోట్స్ సిద్ధం చేసి, ముందస్తుగా సమర్పించాలని అన్నారు. సోమవారం నాటి ప్రజావాణి లో ఖమ్మం నగరానికి చెందిన వి. మారీష్, ఖమ్మం కలెక్టరేట్ నందు కంప్యూటర్ ఆపరేటర్ గా గతంలో ఎన్నికల సెల్ నందు ఔట్ సోర్సింగ్ లో పని చేశానని, ప్రస్తుతం ఖాళీగా ఉన్నానని, జిల్లా ఆసుపత్రి సదరం క్యాంపు వద్ద ఖాళీగా ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్ట్ నందు ఔట్ సోర్సింగ్ ద్వారా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామ రైతులు శివారు సర్వే నెంబర్ 378, 379 వైపుగా వెళ్లే బండ్ల బాటను కలుపుకొని కంప ఏర్పాటు చేసుకొని కొంత మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారని, దీంతో తమ భూములకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, బండ్ల బాట యొక్క హద్దులు పునరుద్ధరణ జరిపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామ ప్రజలు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, వారిని తొలగించి అర్హులను ఎంపిక చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ కల్లూరుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన అబ్బూరి కౌశిక్ తనకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి అడ్మిషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. ఎస్.డబ్ల్యు కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన నల్లబోలు సుధాకర్ రెడ్డి తనకు 58 శాతం వినికిడి సమస్య ఉన్న పెన్షన్ మంజూరు చేయడం లేదని, దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం - చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు...





- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 22 మంది ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ నేపథ్యంలో నిర్వహించిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30 (అక్షరంన్యూస్)

ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జూన్ నెలలో పదవి విరమణ పొందుతున్న 22 మంది ఉద్యోగుల కోసం సోమవారం ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి పదవి విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు తమ జ్ఞాపకాలను, అనుభవాలను ప్రస్తుత ఉద్యోగులతో పంచుకోవాలని కలెక్టర్ కోరారు. 30 నుండి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని, జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకం ప్రారంభం అవుతుందని అన్నారు. జీవితంలో మనం చేసిన మంచి పనులు శాశ్వతంగా నిలిచి పోతాయని అన్నారు.

ప్రజలకు వివిధ ప్రభుత్వ శాఖలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు



భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ఆరోగ్యంతో, ఆనందంతో, ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

లిపదవి విరమణ పొందుతున్న చింతకాని తహసిల్దార్ కే. అనంత రాజు మాట్లాడుతూలి చైన్ మెన్ గా విధులలో చేరడం జరిగిందని, అంచెలంచెలుగా పదోన్నతి లభించి, తహసీల్దార్ గా పదవీ విరమణ పొందుతున్నట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో నవ్వుతూ కూర్చోబెట్టి మాట్లాడితే వారి సగం సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.పదవి విరమణ అందుతున్న జిల్లా పౌర సరఫరాల శాఖ లోని డిప్యూటీ తహసిల్దార్ సి.హెచ్. సత్యనారాయణ మాట్లాడుతూలి సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వర పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతుల సంక్షేమం కోసం పకడ్బందీగా పని చేశామని అన్నారు.ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న ఇతర ఉద్యోగులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30 వైరాంఅక్షరంన్యూస్)

సోమవారం ఖమ్మం కలెక్టరేట్ నందు సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి , జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తో చర్చించారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపుపై డిమాండ్..

**రేణుక చౌదరికి వినతిపత్రం..**





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో పని చేస్తున్న పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ పలువురు జర్నలిస్టులు సోమవారం డీసీసీ కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరికి వినతిపత్రం అంద జేశారు.ఈ సందర్భంగా వారు మీడియా వర్గాలు ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, జీవనోపాధి కోసం మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని కోరారు. హౌసింగ్ పథకాల్లో పాత్రికేయులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం నుండి ప్రత్యేక స్థలాల కేటాయింపును చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు .రేణుకా చౌదరి వినతిపత్రాన్ని స్వీకరిస్తూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కా రానికి అవసరమైనస్థాయిలోప్రభుత్వంతో చర్చిస్తాననిహామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

## పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30 /వైరా (అక్షరంన్యూస్)

సోమవారం తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి అప్పయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని తుమ్మలపల్లి అప్పయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులందరికీ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి . ఈ కార్యక్రమంలో వారి వెంట తల్లాడ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు భూక్య అంజయ్య, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్ , గుండ్ల వెంకటేశ్వర్లు జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన ఉపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు..



బెల్లంపల్లి, జూన్ 30( అక్షరం న్యూస్)

తాండూరు మండలం కేంద్రంలోని సురభి ఫంక్షన్ హాల్ లో బోయపల్లి గ్రామానికి చెందిన మాసాడి శ్రీరాములు ఉపాధ్యాయులు పదవీ విరమణ కార్యక్రమానికి మండలంలో బిఆర్ఎస్ పార్టీకిచెందిన నాయకులు హాజరై వారి యొక్క శేష జీవితం ప్రజా సేవలో ఉండాలని వారికి వారి కుటుంబసభ్యులకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని కోరుకుంటూ బెల్లంపల్లి మాజీ ఎంఎల్ఏ దుర్గం చిన్నయ్య ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఆయన శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో తాండూరు మండల బి ఆర్ ఎస్ నాయకులు దత్తు మూర్తి, పురుషోత్తం గౌడ్, దత్తాత్రేయ రావు , మంగి లాల్ , ప్రణయ్, గట్టు సంతోష్, ఎల్కా రామ్ చందర్ రావుల స్వామి , గోమాస తిరుపతి , దుగుట స్వప్న, దుర్గం మంగ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి..

- ప్రజలందరి సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయాలి ..
- ఇందిరమ్మ ఇళ్లు కోసం దశలవారీగా ఆందోళన చేపడతాం..
- సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్.
- సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో గండగలపాడు గ్రామస్తులు కలెక్టర్ కు వినతి
- అర్హులందరికీ ఇల్లు ఇస్తామని ఖమ్మం కలెక్టర్ హామీ

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30/ వైరా (అక్షరంన్యూస్)

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, లెని పక్షంలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు కోసం దశలవారీగా ఆందోళన చేపడతామని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అన్నారు. సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామస్తులు అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం గ్రీవేన్స లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అందరికీ ఇల్లు ఇస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్నామని పేదలందరికీ ఐదు లక్షలకే ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడిన ఇన్నాళ్లకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు చందంగా ఆషాడ మాసం, వర్షాకాలంలో అరా కొరాగా గ్రామానికి 4 ,5 ఇళ్లు చొప్పున మంజూరు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. ఇందిరమ్మ కమిటీలు ఏకపక్షంగా వ్యవహరించి పక్షపాతంతో తమకు నచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన లిస్టు ప్రకారమే స్పెషల్ ఆఫీసర్లు ఎంక్వయిరీ చేసి లబ్ధిదారులను ఎంపిక చేశారని దీనివలన అసలైన అర్హులకు అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కమిటీలు ప్రతిపాదనతో సంబంధం లేకుండా వార్డు, గ్రామ సభల్లో పబ్లిక్ గా ప్రజలందరి సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతి పత్రం ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వైరా డివిజన్ నాయకులు మచ్చా మణి, పట్టణ నాయకులు గుమ్మా నరసింహారావు, కామినేని రవి, వాసిరెడ్డి విద్యాసాగర్ రావు, దుద్దుకూరి వీరమ్మ, గొడ్ల లక్ష్మయ్య, కంచం జయమ్మ, దొంతెబొయిన శ్రీదేవి, దొంతెబొయిన నాగమణి, అడవి వెంకటరమణ, మెరుగు మరియమ్మ, ధనమ్మ, కిన్నెర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 108 అత్యవసర సేవల గురించి విద్యార్థులకు అవగాహన..

**ప్రోగ్రాం మేనేజర్ శివ కుమార్**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30 /వైరా (అక్షరంన్యూస్)

కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రామంలోని మహాత్మ జ్యోతి పులే తెలంగాణ బీసీ వెల్ఫేర్ వైరా బాయ్స్ హాస్టల్ నందు జరిగిన కార్యక్రమంలో ఖమ్మం ,భద్రాద్రి కొత్తగూడెం , మహబూబాద్ జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ శివ కుమార్ ఖమ్మం డిస్టిక్ కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్ ఖమ్మం జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా మూడు జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు మరియు టీచర్లకు అంబులెన్స్ లోని సేవలు వాటి యొక్క పనితీరు గురించి అవగాహన సందస్సు నిర్వహించారు. ఏదైనా అత్యవసర సమయంలో విద్యార్థులకు అంబులెన్స్ ను ఉపయోగించుకోవాలని విద్యార్థులకు టీచర్లకు సూచించారు. అదేవిధంగా

108 సిబ్బంది ఉద్దేశించి మెరుగైన సేవలు అందించాలని, బాధితులకు సకాలంలో

చేరుకుని వారికి అత్యున్నత వైద్య సేవలను అందించాలని కొనిజర్ల అంబులెన్స్108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కొత్తపల్లి సతీష్ , పైలెట్ బోరిమళ్ళ రామారావు కు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు 108 సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు..









- కుంగిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి వారి అసమర్ధ పాలనకు నిదర్శనాలు..
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- ములకలపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30 /వైరా (అక్షరంన్యూస్)**

ములకలపల్లి: గతంలో పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యం అని, అన్ని వర్గాల వారికి తీవ్ర అన్యాయం చేశారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి మాదారంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ములకలపల్లి లో సీసీ రోడ్లు, జగన్నాధపురం, పాత గంగారంలో బీటీ రోడ్లు, సీతాయి గూడెంలో పంచాయతీ భవనం, కమలాపురం, చాపరాలపల్లి, రామచంద్రాపురం గ్రామాల్లో రూ. 2.80 కోట్లతో నిర్మించిన సీసీ, బీటీ రోడ్లను ప్రారంభించారు. చాపరాలపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో పదేళ్లు ఉన్న బీఆర్ఎస్ సర్కార్ హయాంలో చేసిందేమీ లేదని.. కుంగిన, కూలిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పాలనను ఓర్వలేక.. తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని, ఈ తీరు మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# కూరాకుల సైదయ్య పదవి విరమణ సన్మానం







- సైదయ్య ను ఘనంగా సన్మానించిన కార్పొరేటర్ 14 వ వార్డు కూరాకుల వలరాజు..
- తల్లాడ ఎంఈఓ దామోదర్ ప్రసాద్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30/ వైరా (అక్షరంన్యూస్)

కూరాకుల సైదయ్య పదవి విరమణ సన్మానం

సోమవారం జెడ్ పి హెచ్ ఎస్ ఏన్కూరు ప్రధానో పాధ్యాయులు సైదయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల స్వాగత డాన్స్ తో కార్యక్రమం ప్రారంభించారు. తర్వాత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గత 36 సంవత్సరాలుగా వివిధ పాఠశాలల పని చేసిన ప్రధానోపాధ్యాయులు శాలువలు, బహుమతులు ఇచ్చి ఘనంగా సత్కరించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి వివిధ పాఠశాలలు వివిధ గ్రామాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు కేసైదయ్య ని సన్మానించారు.



ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎండిఓ, పిహెచ్సి డాక్టర్, ఎంఈఓ,



వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు సన్మానించారు.

# రైతులు సకాలంలో రుణాలను చెల్లించాలి..

**వైరా యూనియన్ బ్యాంక్ మేనేజర్ కళ్యాణ్..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30/వైరా (అక్షరంన్యూస్)



వైరా మండలంలో రుణాలను తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి, రెన్యువల్ చేసుకోవాలని వైరా యూనియన్ బ్యాంక్ మేనేజర్ కే. కళ్యాణ్ సూచించారు. సోమవారం ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన క్రాఫ్ లోన్ రుణాలను రైతులకు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలని సూచించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పిస్తుందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అతి తక్కువ వడ్డీతో గోల్డ్ లోన్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు క్రాఫ్ లోన్ రుణాలను నిబంధనల ప్రకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# పాశమైలారం రసాయన పరిశ్రమలో అగ్ని ప్రమాదం...మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30 (అక్షరంన్యూస్)

సంగారెడ్డి జిల్లా, పాశమైలారంలో పారిశ్రామిక వాడాలోని ఒక రసాయన పరిశ్రమలో సోమవారం నాడు సంభవించిన భారీ అగ్ని ప్రమాదం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం, పలువురికి తీవ్ర గాయాలు కావడం దురదృష్టకరమన్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని, మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించటంతో పాటు, గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు నామ సంతాపాన్ని తెలిపారు. ఇటీవల నెలల వ్యవధిలోనే రాష్ట్రం లో పలు చోట్ల వరుసగా సంభవించిన అగ్ని ప్రమాదాలు ప్రాణ నష్టాలను, ఆస్తి నష్టాలను కలిగించాయని ఇది ఆందోళన కలిగించే విషయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినమైన విధానాలు రూపొందించాలని నామ డిమాండ్ చేశారు.

# గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ కు సురక్షితంగా తరలింపు కోసం ..

**ఏన్కూరు మండలం టిఎల్ పేట వద్ద నాగార్జునసాగర్ ఎడమ**

**కాలువ పై ఎస్కేప్ ఛానల్ నిర్మాణం చేయాలి..**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా:- సీతారామ ప్రాజెక్టు వైరా రిజర్వాయర్ అనుసంధానం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేసిన రాజీవ్ లింక్ కెనాల్ ఏన్కూరు దిగువ భాగంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ కలపడం వల్ల 14 కిలోమీటర్ల దూరంలో ఎర్రబోడు తండా వద్ద ఉన్న ప్రస్తుత సాగర్ ఎస్కేప్ ఛానల్ వరకు బ్యాక్ వాటర్ తో గోదావరి జలాలు తరలింపు అత్యంత ప్రమాదకరం అవుతుంది అని, నాగార్జున సాగర్ ఎడమ కాలువ గట్టు రెండు వైపుల బలహీనం గా ఉన్నాయి అని అందుకే ఏన్కూరు మండలం టిఎల్ పేట వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువ పై ఎస్కేప్ ఛానల్ నిర్మాణం చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం గన్నవరం లో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంధి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ అనుసంధానం పేరుతో రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణం చేసిన ప్రభుత్వం గత రబీ సీజన్లో గోదావరి జలాలు తరలింపు వైరా రిజర్వాయర్ కి చేయలేదు అన్నారు, ఈ సీజన్లో గోదావరి జలాలు అందించాలి అని కోరారు. కౌలు రైతులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేసి బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని కోరారు, పెండింగ్ లో ఉన్న రైతులకు బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైరా సొసైటీ వైస్ చైర్మన్ కొణిజన కోటేశ్వరరావు మాజీ నీటి సంఘం అధ్యక్షులు వనమా చిన్న సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు,శీలం వెంకటరెడ్డి వెంపటి రాజా, తోటకూర బాబురావు, సామినేని వెంకటేశ్వరరావు,నర్వనేని సత్యనారాయణ , మజీద్ బి, బాణాల కృష్ణమాచారి, వెంపటి సత్యం,చిత్తారు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ మండలంలో పలు కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ , మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య





**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 30/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి మాతృమూర్తి అయిలూరి సీతమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆమె దశ దిన కార్యక్రమం ఆ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికిఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు %d% ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మరియు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య పాల్గొని, ప్రదీప్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

అదేవిధంగా: తల్లాడ మండలం, మిట్టపల్లి గ్రామ సీనియర్ నాయకుడు తుమ్మలపల్లి అప్పయ్య దశ దిన కార్యక్రమం లో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు %d% ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మరియు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య పాల్గొని అప్పయ్య కుటుంబాన్ని పరామర్శించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, పార్టీ సెక్రటరి దుగ్గిదేవర వెంకట్ లాల్, టౌన్ ప్రెసిడెంట్ జి వి. ఆర్. గ్రామ ఎంపీటీసీ కోపెల్ల కనకయ్య, సొసైటీ డైరెక్టర్ జంగా వెంకటరెడ్డి గ్రామ పార్టీ నాయకులు శీలం శివరెడ్డి, పోతురాజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సంఘటిత సమాజ నిర్మాణమే విశ్వహిందూ పరిషత్ లక్ష్యం

**మోహనకృష్ణ భార్గవ**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) జూన్ 30 : హిందూ సంఘటిత సమాజ నిర్మాణమే విశ్వహిందూ పరిషత్ లక్ష్యంఅని జనగామ జిల్లా ప్రముఖులు ప్రధాన కార్యదర్శి డాక్టర్. మోహనకృష్ణ భార్గవ, సహాయ కార్యదర్శి చిలువేరు హర్షవర్దన్, పట్టణ ఉపాధ్యక్షులు తాడూరి సంతోష్ రాజ్, కాసర్ల మహేందర్ లు అన్నారు. సోమవారంమండల కేంద్రంలో పర్యటించారు, ఈ సందర్భంగా ఆధ్యాత్మిక, ధార్మిక ప్రముఖులను, సామాజిక కార్యకర్తలను కలిసారు. అనంతరం మోహనకృష్ణ మాట్లాడుతూ రఘునాథపల్లి మండలం మరియు ప్రతి గ్రామంలోను విశ్వహిందూ పరిషత్ కార్యవర్గాన్ని నియామకం చేయాలని, భజరంగ్ దళ్, మాతృమండలి, దుర్గావాహిని, గోరక్ష, దేవాలయ రక్షణ వంటి కమిటీలను కూడా ఏర్పాటు చేయాలని తద్వారా సంఘటిత హిందూ సమాజాన్ని నిర్మాణం చేయగలమని, విశ్వ శాంతి, విశ్వ కళ్యాణమే విశ్వహిందూ పరిషత్ లక్ష్యమని అందుకోసం హిందువులందరూ చేయి కలిపి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సనాతన హిందూ ధర్మ పరిక్షణ కోసం చైతన్యవంతమైన హిందూ సమాజం కదలిరావాలని, విశ్వహిందూ పరిషత్ లో చేరాలని కోరారు. ఈ సమావేశంలో పడకంటి రవీందర్, ఎల్. కిషన్ రావ్, చింతకింది కృష్ణమూర్తి, జి. సత్యనారాయణ, వల్లాల శివ, ఎమ్. జంపయ్య, పోకల హరిప్రసాద్, అంబటి బాలరాజు, మంతన ఉప్పలయ్య, మిట్టపల్లి రోహిత్, మంతన ఉప్పలయ్య, మహేందర్ పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 1 జులై /అక్షరం న్యూస్ :పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి ఈ రోజు పదవీ విరమణ పొందిన ఒక ఎస్సై,ఒక ఏఎస్సై మరియు ఒక హెడ్ కానిస్టేబుల్ ను ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజా ఐపిఎస్ ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు.41 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై మొహమ్మద్ షఫీ ,36 సంవత్సరాలు తమ సేవలను అందించి భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్సై సత్యనారాయణ మరియు అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఈ రోజు పదవి విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ చిన్న వెంకటేశ్వర్లు, ఈ రోజు పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఈ ముగ్గురు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శాలువాలతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీ పంచుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం,యోగా,ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన ముగ్గురు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఏవో మంజ్యా నాయక్ మరియు జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం మండలంలో నిర్వహించిన..ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ...

**ఉచిత నేత్ర శస్త్ర చికిత్సా శిబిరములను ప్రారంభించిన...**

**ప్రాజెక్టు ఆఫీసర్ ఐటీడీఏ బి.రాహుల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 30( అక్షరంన్యూస్)

మారుమూల గిరిజన ప్రాంతమైన దుమ్ముగూడెం మండలంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ మరియు ఉచిత నేత్ర శస్త్ర చికిత్సా శిబిరములు విజయవంతం

ప్రారంభించిన ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ బి.రాహుల్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి వార్ల ఆధ్వర్యంలో యంఎన్ కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ వారి బృందము 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ బృందం వార్ల సహకారంతో నేడు దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు' ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చిత్ర మరియు నేత్ర శస్త్ర చికిత్స శిబిరములు విజయవంతమైనది. ఈ శిబిరములను ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ బి.రాహుల్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ బి. రాహుల్ మాట్లాడుతూ భద్రాచలం గిరిజన ప్రాంతంలో కంటి చూపు తక్కువతో చాలా మంది బాధపడుతున్నారని, అదే విధంగా గర్భకోశ వ్యాధులు, రొమ్ముల్లో గడ్డలతో మహిళలు బాధపడుతున్నారని ఇటువంటి పేద ప్రజల, ఆదివాసీ గిరిజనుల ఆరోగ్యం సంరక్షించేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్ క్లబ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిబిరములు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, స్వచ్ఛంద సంస్థల సేవలను అభినందించారు. అలాగే క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరము నిర్వహించుటకు యంయన్ క్యాన్సర్ ఆసుపత్రి వారు, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారు ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలం

మారుమూల ప్రాంతాలకు వారి బృందాలను పంపించడం అభినందనీయమని కొనియాడారు. పొదెం వీరయ్య తెలంగాణ ఫారెస్ట్ డెవెలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ఈ శిబిర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ మండల కాంగ్రెస్ ప్రతినిధులు వినీల్, స్వామిల ద్వారా సందేశాన్ని పంపించినారు. పేద ప్రజలు, ఆదివాసీ గిరిజనులకు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపినారు. అనివార్య కారణాల వలన తాను శిబిరమునకు హాజరు కాలేక పోయానని తెలిపినారు.

ఈ శిబిరంలో డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ భద్రాచలం బి. రాహుల్ సహాయ సహకారాలతో సహకారంతో ఈ శిబిరం నిర్వహించగలిగామని, వారికి ధన్యవాదాలు తెలుపుతూ, మారుతి నర్సింగ్ కాలేజీ విద్యార్థినులు, సిబ్బంది దుమ్ముగూడెం మండలంలోని 190 మారుమూల గ్రామాలలో సైతం ఇంటింటికి ప్రచారం నిర్వహించి సర్వే జరిపినారని తెలిపారు. ఈ శిబిరములో నేడు 219 మందిని కంటి చూపు తక్కువగా ఉన్న వారిని పరీక్షించి, 142 మందిని కేటరాక్ట్ కంటి ఆపరేషన్ల కొరకు ఎంపిక చేసినట్లు తెలిపారు. అలాగే మొత్తం 40 మందికి క్యాన్సర్ నిర్ధార పరీక్షలు నిర్వహించగా, 10గురికి క్యాన్సర్ నిర్ధారణకు ప్రాథమికంగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే 12 మందికి అల్ట్రాసౌండ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా "ఎస్. ఎల్.కాంతారావు, ఐఆర్సిఎస్ జిల్లా కోఆర్డినేటర్, డా" చైతన్య, డిప్యూటి డిఎం %d% హెచ్చ, వై. సూర్యనారాయణ, ఎ.జగదీష్, శ్రీమతి కమలా రాజశేఖర్, నక్కా వెంకన్న యాదవ్, వి.కామేశ్వరరావు, యం. సిద్ధారెడ్డి, డా"యుగంధర్, బానోత్ రాము, యంఎన్ జె క్యాన్సర్ ఆసుపత్రి ప్రతినిధి ప్రసాద్, పుష్పగిరి కంటి ఆసుపత్రి ప్రతినిధి మధు, క్యాన్సర్ నిపుణులు డా.పి.ప్రజ్ఞా, డా" యం. మధు మోహన్ రెడ్డి, ఆప్తాల్మిక్ వైద్యులు జి.సంజీవరావు. బాలకృష్ణ, ఆర్. కృష్ణవేణి, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609